




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 17 డిసెంబర్ 2025 పేజీలు 8


### ఎవరికి లబ్ది చేకూర్చడానికి

# మౌలాలి డివిజన్ విభజించ లేదు...?

- మల్కాజిగిరి నియోజకవర్గంలో డిలిమిటేషన్‌లో స్పష్టత ఏది..?
- జీహెచ్ఎంసీ సమావేశంలో గళం విప్పిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఎవరికి లబ్ది చేకూర్చడానికి మౌలాలి డివిజన్ విభజించ లేదని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రశ్నించారు. మల్కాజిగిరి నియోజక వర్గంలోని మౌలాలిలో సుమారు 60 వేల ఓట్లు, 90 వేల జనాభా ఉన్నప్పటికీ యధా తథంగా ఎందుకు ఉంచారని, 40 వేల జనా భా ఉన్న మల్కాజిగిరి డివిజన్ నాలుగు ముక్కలుగా ఎందుకు విభజించారని ఎమ్మెల్యే, అధికారులను అడిగారు. మంగళవారం నిర్వహించిన జిహెచ్ఎంసి కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో మల్కాజిగిరిలో జరిగిన వార్డు ల డీలిమిటేషన్‌పై ఆయన అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మల్కాజి గిరి మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, వార్డుల విభజన విధానంలో స్పష్టత లేదని ఆందోళన వ్యక్తం చేశారు. డీలిమిటేషన్‌ను జనాభా, ఓటర్ల సంఖ్య ఆధారంగా చేశామని చెబుతున్నప్పటికీ, వాస్తవంగా తీవ్రమైన వ్యత్యాసాలు కనిపిస్తున్నాయన్నారు. మౌలాలి డివిజన్‌లో సుమారు 60 వేల ఓట్లు, 90 వేల జనాభా ఉంది. అలాగే ఈస్ట్ ఆనం ద్ బాగ్ డివిజన్ ఏ మాత్రం విభజించకుండా అలాగే ఉంచారు. ఈ రెండు డివిజన్ లు జనాభా ప్రాతిపదికన అధికారులు సక్రమంగా విభజించి ఉంటే , ఈ రెండింటి మధ్య అద నంగా మరో కొత్త డివిజన్ ఏర్పాటయ్యే ద న్నారు. ఈ రెండు డివిజన్ లలో ఓ వర్గం వారు అధికంగా నివాసం ఉండటంతో ఆ సామాజిక వర్గం ఓట్లతో గెలవాలనే అధికార పార్టీ ఆలోచనకి మద్దతుగా, అధికారులు డివిజన్ విభజించ లేదేమోనని మల్కాజిగిరి ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అల్వాల్ సర్కిల్ లో కొత్తగా 'కానాజిగూడ' అనే వార్డును డీలిమిటేషన్‌లో చేర్చడం జరిగిందని, అక్కడ కేవలం 20 వేల ఓటర్లు మాత్రమే ఉన్నారని తెలిపారు. మల్కాజిగిరి డివిజన్‌లో సుమారు 20 వేల ఓటర్లు మాత్రమే ఉండగా, దానిలోని కాలనీ లను వివిధ డివిజన్ లలో కలిపి విభజించా రన్నారు. బౌండరీస్‌ను సరిహద్దు రోడ్ల ఆధా రంగా తీసుకున్నామని అధికారులు చెబు తున్నప్పటికీ, గౌతంనగర్ డివిజన్‌లో కాలనీ లు వర్టికల్‌గా విడిపోయినట్లు కనిపిస్తున్నా యని తెలిపారు. అక్కడ రైల్వే ట్రాక్‌ను సహజ సరిహద్దుగా పరిగణలోకి తీసుకోవా లని కమిషనర్ ను కోరారు. అల్వాల్ సర్కిల్ విషయానికొస్తే, గతంలో మూడు డివిజన్లు ఉండగా ఇప్పుడు ఆరు డివిజన్లుగా పెంచా రని, అలాగే వెంకటాపురం డివిజన్ పరిధిలో ని ఆర్టీసీ కాలనీ, బోరహ కమ్యూనిటీ, లోటస్ ఫండ్ కాలనీలను కూకట్‌పల్లి నియోజకవ ర్గంలోని హస్మత్ పేట్ డివిజన్‌లో కలపడం ఏమిటని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అల్వాల్ సర్కిల్ ఈ కాలనీలకు కేవలం ఒక కిలోమీటర్ దూరంలో ఉండగా, కూకట్‌పల్లి వెళ్లాలంటే దాదాపు 11 కిలోమీటర్ల దూరం ప్రయాణిం చాల్సి వస్తుందని, ఇది రెవెన్యూ పరంగా కూడా సమస్యలకు దారి తీస్తుందని ఆందోళ న వెలిబుచ్చారు. అదే విధంగా డివిజన్లకు పేర్లు నిర్ణయించేటప్పుడు పాత గ్రామకంఠం, పాత గ్రామాల పేర్లను పరిగణలోకి తీసుకో వాలని ఎమ్మెల్యే సూచించారు. మల్కాజి గిరి, అల్వాల్ వంటి చారిత్రక ప్రాంతాల పేర్లు ఇప్పటికే గ్రామకంఠాల్లో ఉన్నాయని, వాటిని కొత్త డివిజన్ల పేర్లుగా కొనసాగించాలని కోరా రు. ఉదాహరణకు నేరేడ్ మెట్ ప్రాంతానికి కొత్త కాలనీ పేరు పెట్టడంపై ఎమ్మెల్యే అభ్యం తరం తెలిపారు. తాను చెప్పిన అన్ని అంశా లను సమగ్రంగా పరిగణలోకి తీసుకుని, ప్రజ లకు ఇబ్బందులు లేకుండా, సహజ సరిహద్దు లు, పాత గ్రామాల పేర్లను ఆధారంగా చేసుకు ని డీలిమిటేషన్ చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు.

### వృద్ధాప్యంలో-అనారోగ్యంతో ఉన్న తల్లిదండ్రుల పట్ల

## నిర్లక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

-నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వృద్ధప్యంలోనున్న, అనా రోగ్యంతోఉన్న తల్లిదండ్రులను సొంత బిడ్డలే అనాధలుగా వారిని వదిలి వేస్తున్నారని,ఇది మానవత్వానికే మాయ నిమచ్చఅని,ఇలాంటి వారిమీద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ హెచ్చరించారు. నిత్యం ఎంతో మంది బాధితులు తమ కష్టాలను చెప్పకోడానికి తనవద్దకు వచ్చి తమ గోడును వెళ్ళదీసుకుని కన్నీళ్ళపర్యంతం అవుతుంటారని,ఇది సభ్య సమాజానికి ఎంతో సిగ్గుచేటన్నారు. తాను గతంలో సైబరాబాద్ కమీషనర్‌గా,టిజిఎస్ఆర్టీసి,వివిధ జిల్లాల్లో పనిచేసిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకునే,వృద్ధాప్యంలోనున్న తల్లిదండ్రులు పడుతున్న బాధలు తనను ఎంతో కలచివేస్తుండేవన్నారు. తల్లిదండ్రుల బాగోగులు చూడడం కన్న బిడ్డల కనీస ధర్మమని, ఇది చర్చలకు ఏమాత్రం తావులేదని, ఈ విషయంలో ఏలాంటి కుంటిసాకులకు,సమర్ధనలకు ఏలాంటి ఆస్కారంలేదన్నారు. మీరు నేడు తల్లిదండ్రులపట్ల తీవ్ర నిర్లక్ష్యం వ్యవహారిస్తే,మీ పిల్లలుకూడా అదేవిధంగా ప్రవర్తిస్తారని,మీరు ఏవిధంగా కన్న తల్లిదండ్రులను ప్రేమతో చూసుకుంటారో, మీ పిల్లలుకూడా పిల్లల్నికూడా అదేవిధంగా ప్రేమతో చూసుకుంటారని ఆయన గుర్తు చేశారు. వృద్ధులప్ల నిర్లక్ష్యం వహించినా, వారిని హింసించినా,ఏమాత్రం ఉపేక్షించేదిలేదని,కన్నవారిని రోడ్డున వదిలేసేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. దిక్కుతోచనిస్థితిలో ,తమ గోడును ఏవరూ వినడంలేదని,కుమిలిపోతున్న ప్రతి వృద్ధుడికి,ప్రతి తల్లికి పోలీసు శాఖ అండగా ఉంటుందని, మీరు ఒంటరివారు కారని,మీ ఆత్మగౌరవం,భద్రత,శ్రేయస్సు మాకు అత్యంత ముఖ్యమని, బాధితులు నిర్భయంగా,నేరుగా సంప్రదిం చవచ్చ న్నారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి : పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని కూకట్పల్లి(పార్ట్), వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ డివిజన్ల పరిధిలో గల పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్, డీసీ గంగాధర్ , ఇంజనీరింగ్ విభాగం , టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల తో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన, పరిపాలన సౌలభ్యం కోసం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని అన్నారు. కానీ కొన్ని డివిజన్ల లో నెలకొన్న పలు సమస్యలను, ఇబ్బందులను పరిగణలోకి తీసుకోని పరిష్కరించాలని, ప్రజల నుండి వచ్చే వినతులను పరిగణలోకి తీసుకొని ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. అందరికి ఆమోదయోగ్యమైన డివిజన్లను ఏర్పాటు చేయాలని, ప్రజల నుండి, కాలనీ వాసుల నుండి వచ్చే ప్రతి వినతి పత్రం ను పరిగణలోకి తీసుకోవాలని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించి డివిజన్ల రూపకల్పన చేయాలని తెలియచేశారు.

విద్యుత్ విభాగం ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తి వరకు ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం పనులలో వేగం పెంచాలని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడలని అన్నారు. అదేవిధంగా రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా విద్యుత్ అధికారులు కాలనీ లో చెట్ల కొమ్మలు తొలగించినపుడు వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బాగ్ అమీర్ పెట్రోల్ బంక్ నుండి హైదర్ నగర్ మహేంద్ర షో రూమ్ వరకు చేపడుతున్న సర్వీస్ రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచేలా ఆదేశాలు ఇవ్వాలని, సర్వీస్ రోడ్డు పనులను త్వరితగతిన చెప్పటి ప్రజలకు అందుబాటులోకి తేవాలని తెలియచేసారు.లేక్ వ్యూ బార్ నవోదయ కాలనీ మీదుగా ప్రేమ్ సరోవహార్ వరకు లింక్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని కోరారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ గోవర్ధన్, టౌన్ ప్లానింగ్ ఏసిపి జీశాన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
17 డిసెంబర్ 2025

## టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన హత్య కేసును 24 గంటల్లో ఛేదించిన టోలిచౌకి పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన ఓ ఆటో డ్రైవర్ హత్య కేసును కేవలం 24 గంటల్లో హత్యకు పాల్పడిన ముగ్గురు నిందితులను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టోలిచౌకి డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ తెలిపారు. మంగళవారం టోలిచౌకి పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేకంగా ఇన్‌స్పెక్టర్ ఎల్. రమేష్ నాయక్,డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ బాల్‌రాజ్‌లతోకల్సి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హత్యకు సంబంధించిన పూర్తి వివరాలను ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ వెల్లడించారు. ఈనెల 15వ తేదిన తన కొడుకును కత్తితో పొడిచినట్లు తండ్రి మహ్మద్ మౌలానా తమ పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. తమ పోలీసులు ఈ కేసును ఓ సవాల్ తీసుకుని విచారణను ముమ్మరం చేశారు. తమ విచారణలో ఆఫ్సర్‌ఖాన్ కాలనీకి చెందిన ఏ-1 షేఖ్ బిలాల్ (25),అతని భార్య సనా బేగం (23),నదీమ్‌కాలనీకి చెందిన అతని మరదలు రూహి బేగం, ఇతని బావ మరిది నవీద్ (22)లుకల్సి బిలాల్ భార్యపట్ల ఇతరులముందు హతుడి అన్న అద్‌నాన్ ఆమెను కించపరిచేవిధంగా తప్పుడ ప్రచారం ఏందుకు చేస్తున్నావని అడుగడానికికోసం అద్‌నాన్ ఇంటికి వెళ్ళగా,అక్కడ వారికి అద్‌నాన్ కనిపించకపోవడంతో, అక్కడినుంచి మర్వ డెంటల్ ఆసుపత్రివద్దగల ఆటో స్టాండ్‌వద్దకు వచ్చారు. అక్కడ వారికి అద్‌నాన్ కనిపించలేదు, అయితే అతని తమ్ముడు ఇర్ఫాన్ కనిపించడంతో, అతనితో వారిమధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. అప్పటికే కోపంతో రగిలిపోతున్న బిలాల్ తనవెంట తెచ్చుకున్న కత్తితో, ఒక్కసారిగా ఇర్ఫాన్ ఛాతీమీద పొడిచివేయగా, అక్కడే ఉన్న అతని ఇద్దరు స్నేహితులు హుటాహుటీన నానల్‌నగర్ చౌరస్తాలోగల ఓలివ్ ఆసుపత్రికి తరలించగా,అక్కడి డాక్టర్లు ఇర్ఫాన్ మృతి చెందినట్లు ధృవీకరించినట్లు ఆయన తెలిపారు. ఇర్ఫాన్‌ను కత్తితో పొడిచి హత్యచేసిన కేసులో ప్రధాన నిందితుడు బిలాల్‌తోపాటు అతని భార్య,అతని మరదలునుకూడా అరెస్టుచేసి, రిమాండ్‌కు తరలించినట్లు, వారివద్దనుంచి ఓ కత్తిని,హతుడి బట్టలను స్వాధీనం చేసుకున్నట్లు,బిలాల్ బావ మరిది అయిన నవీద్‌కోసం తమ పోలీసులు గాలిస్తున్నట్లు ఏ.సి.పి. పేర్కొన్నారు. ఈ హత్య కేసును కేవలం 24 గంటల్లోపలే ఛేధించడంలో కీలక పాత్రను పోషించిన టోలిచౌకి ఇన్‌స్పెక్టర్ ఎల్. రమేష్ నాయక్,డి.ఐ. బాల్‌రాజ్,ఎస్.ఐ.పి. ఎస్. రవికుమార్,ఎం. రాజేందర్‌రెడ్డితోపాటు క్రైమ్ టీమ్‌లను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఏ.సి.పి. తెలిపారు. ఈ కేసును సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ పర్యవేక్షణలో,టోలిచౌకి ఇన్‌స్పెక్టర్ ఎల్. రమేష్ నాయక్ ఆధ్వర్యంలో కేసును పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.

## వసంత్ నగర్ టికెట్ నాకే ఇవ్వాలి

### నియోజకవర్గ పార్టీ ఇన్చార్జిని కోరిన పిడికిటి గోపాల్ చౌదరి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: త్వరలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పదవి కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ఆ తదుపరి జరిగాయి జిహెచ్ఎంసి ఎన్నికల్లో తనకు వసంత నగర్ డివిజన్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ ను పిడికిట గోపాల్ చౌదరి కోరారు.నీతి నిజాయితీ పార్టీ పట్ల ,నాయకుడి పట్ల విశ్వాసం విశ్వసనీయత ఆధారంగా 24 గంటలు ప్రజలకు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండే ప్రజా నాయకుడిగా వసంత నగర్ డివిజన్ నూతనంగా డివిజన్ కానున్న పరిస్థితుల్లో ఇక్కడి నుండి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ టికెట్ తనకే ఇవ్వాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్ ను కోరారు.

### డీఆర్‌సీ కేంద్రాలను పరిశీలించిన

## జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా..


**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16)**గ్రామ పంచాయతీ ఫేస్-3 ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా కుల్కచర్ల డీఆర్‌సీ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. పంచాయతీ ఎన్నికల దృష్ట్యా పకడ్బందీ ఏర్పాట్లు మరియు భద్రతా చర్యలను సమీక్షించే లక్ష్యంతో ఈ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ఎన్నికల నిర్వహణ అధికారులు మరియు పోలీస్ అధికారులతో సమావేశమై మాట్లాడారు. బ్యాలెట్ బాక్సుల పంపిణీ, తరలింపు మరియు తిరిగి భద్రపరిచే ప్రక్రియలపై ఎస్పీ గారు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కీలక ప్రక్రియలన్నీ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా, పటిష్టమైన భద్రత మధ్య జరిగేలా చూడాలని పోలీస్ అధికారులకు మరియు ఇతర ఎన్నికల సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా రవాణా మార్గాలలో బందోబస్తు, కేంద్రాలలో పటిష్టమైన పోలీస్ పహారా మరియు ఎన్నికల సామాగ్రి భద్రతపై నిఘా ఏర్పాటుపై పోలీస్ అధికారులతో చర్చించి తగిన సూచనలు అందించారు.

## అయ్యప్ప స్వామి పడిపూజ

పెద్దేముల్, మేజర్ న్యూస్ (డిసెండర్ 16)ః

ఈ నెల 18న (గురువారం) పెద్దేముల్ మండల కేంద్రంలోని డాక్టర్ శంకర్ గురు స్వామి నివా సంలో అయ్యప్ప పడిపూ జ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంద ని మాల దారణ వేసుకున్న ప్రతి ఒక్క అయ్యప్ప స్వాములతో పాటు మాజీ అయ్యప్ప స్వాములు, గ్రామ పెద్దలు, ప్రతి ఒక్కరు పాల్గోని కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని శంకర్ గురుస్వామి కోరారు.

## హెచ్.పి.వి. టీకాపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమ నిర్వహణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హెచ్.పి.వి. టీకాపై వైద్యాధికారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకటి అన్నారు. మంగళవారం జిల్లా ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లాలోని పి.ఓస్,ఎస్‌పిహెచ్‌పిస్,మెడికల్ ఆఫీసర్స్,పర్యవేక్షక సిబ్బందికోసం హెచ్.పి.వి.టీకాపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. వెంకటి మాట్లాడుతూ హెచ్.పి.వి. టీకా కార్యక్రమం అమలుకోసం వారి సాంకేతిక పరిజ్ఞానం,కార్యచరణ సంసిద్ధతను బలోపేతం చేయడానికి టీకా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడమైందన్నారు. ప్రస్తుతానికి వ్యాక్సినేషన్ 14 సంవత్సరాలు నిండిన,15 సంవత్సరాలలోపు ఉన్న బాలికలకు సింగిల్ డోస్(0.5ఎం.ఎల్.)వ్యాక్సిన్‌ను సంబంధిత యుపిహెచ్‌సిలో ఇవ్వడం జరుగుతుందన్నారు. మొదట 90 రోజులు కాంపెయిన్ మూడ్‌లో యుపిహెచ్‌సిల్లో చేయడం జరుగుతుందని, హ్యూమన్ పాపిల్లో మావైరస్ యొక్క అవలోకనం,గర్భాశయ క్యాన్సర్‌త దాన్ని లింక్‌ను గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంఓ డా. మురళి రాజేంద్రప్రసాద్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. శ్రీధర్. మీడియా అధికారి రాములు,ఎస్‌పిహెచ్‌ఓస్,ఎం.ఓస్,సూపర్‌వైజరి స్టాప్,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీహెచ్‌ఎంసీ ప్రత్యేక సమావేశంలో శేరిలింగంపల్లి డివిజన్ సమస్యలపై కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : హైదరాబాద్ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ హాల్‌లో అజెండా నెం.20 మేరకు కార్పొరేషన్ 9వ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పీఏసీ ఛైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ, ఇతర ఎమ్మెల్యేలు, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు పాల్గొన్నారు.ఎలక్షన్స్, జిహెచ్ఎంసీలో 27 యూఎల్బీల విలీనం, మున్సిపల్ కార్పొరేషన్‌ను వార్డులుగా విభజించడం,వార్డుల డీలిమిటేషన్ అంశాలపై సూచనలు, అభ్యంతరాలపై చర్చ జరిగింది.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్‌కు సంబంధించిన సూచనలు, అభ్యర్థనలను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సమావేశంలో ప్రస్తావించారు. భవిష్యత్తు కార్యాచరణ, విధివిధానాలపై మేయర్ కి తన అభిప్రాయాలను తెలియజేశారు.

## ఆడ పిల్ల ఆదరించవలసిన పిల్ల

### కుటుంబం భద్రత ప్రాథమిక బాధ్యత

### వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె.మూర్తి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఒక ఆడపిల్ల పుష్పవతి అయిందంటే అమ్మతనాన్ని పొందిందని అర్ధం. కౌమార దశ నుంచి యవ్వనంలోకి అడుగుపెడుతుందని, శరీరంలో హార్మోన్ల మార్పులు వస్తున్నాయని అర్ధం. అప్పటి కాలం వేరు. ఇప్పుడు అది సాంప్రదాయ బద్ధంగా ఆమె ఆరోగ్య స్థితిగతులను శరీర మార్పులను దృష్టిలో పెట్టుకొని నిర్వహించే ఒక ఆదర్శ కార్యక్రమం. ఇప్పటి కాలం వేరు. అది ఒక వేడుకై దానికి మితిమీరిన ఖర్చు పెట్టి ఆ అమ్మాయి శరీర తత్వాన్ని శారీరక మార్పులను గమనించకుండా ఆడపిల్లని ఇబ్బంది పెట్టే ప్రక్రియగా మారిందని వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఇంట్లో ఆడపిల్ల రజస్వల అయితే ముందుగా పాపకు ధైర్యం చెప్పాలని, ఆ టైంలో ఆడపిల్లలు ఎలా ఉండాదలో, ఎలా ఉండకూడదో అర్థమయ్యేటట్లు చెప్పాలని, శుభ్రత నేర్పించాలని, బలమైన ఆహారం ఇవ్వాలని ఆయన సూచించారు. అయితే పెద్ద పెద్ద ఫ్లెక్సీలు, కటౌట్స్ పెట్టి ఆడపిల్లలను రోడ్ల పాటు చేయవద్దని, రకరకాల గెటప్పులు వేయించి అలంకరించి వీడియోలు, ఫోటోలు తీస్తు సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తున్నారని అలా వాళ్లని ఇబ్బంది పెట్ట వద్దని మూర్తి వేడుకున్నారు. ఒక మంచి తల్లిదండ్రులుగా ఇంటి ఆడపిల్లలు పుష్పవతి అయితే గుండెల్లో పెట్టుకొని పదిమందికి తెలిసేటట్లు కాకుండా గోప్యంగా ఉంచాలని కోరారు. కుటుంబ బద్రత ఇవాళ మనకు ప్రాథమిక బాధ్యత అని ఈ సందర్భంగా సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి సూచించారు.

## కౌన్సిల్‌లో డి లిమిటేషన్ పై మాట్లాడిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

### నగర శివారు ప్రాంతంగా ఉన్న



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌ను నాలుగు ముక్కలు చేశారు. డి లిమిటేషన్‌లో భాగంగా రెండు డివిజన్లుగా మార్చాలని జిహెచ్ఎమ్‌సి ప్రధాన కార్యాలయంలో డి లిమిటేషన్ పై నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. మెడికల్ హెల్త్ కాలనీ వరకు ఉన్న కాలనీలను బిఎన్‌రెడ్డినగర్‌లోనే కలపాలన్నారు. హస్తినాపురంలో కలిపిన నాలుగైదు బూత్‌లను బిఎన్‌రెడ్డినగర్‌లో కలపాలని కోరారు.

## ఎన్జీఓస్‌కాలనీ శ్రీ గణేష్ దేవాలయంలో ప్రారంభమైన ధనుర్మాస వ్రత మహోత్సవాలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎన్జీఓస్‌కాలనీ శ్రీ గణేష్ దేవాలయంలో ధనుర్మాస వ్రత మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 16వ తేదీ నుండి జనవరి 14వ తేదీ వరకు జరుగనున్న వ్రత మహోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం శ్రీ గోదా రంగ నాథస్వాములకు విశేష అర్చన, నివేదన, హారతి, మంత్రపుష్పము, తీర్ధ ప్రసాత వినియోగం కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం శ్రీ విష్ణు సహస్ర నామ స్తోత్ర పరాయణ ము, హనుమాన్ చాలీసా, గోవింనామములు, తిరుప్పావై ప్రవచనములు, మంగళహారతి, తీర్ధ ప్రసాద వినియోగం కార్యక్రమాలు నిర్వహించారు. ఈనెల 30వ తేదీ మంగళవారం ముక్కోటి ఏకాదశి, ఉత్తర ద్వార దర్శనం, విశేష అర్చన కార్యక్రమాలు జరుగుతాయని గణేష్ దేవాలయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి పి.వి.కె సోమయాజులు తెలిపారు. 30 రోజుల పాటు రోజు రంగనాథ స్వాముల వారికి విశేష అర్చనలు, ప్రసాదములు ఉదయం/ సాయంత్రం చేయదలచిన వారు, శ్రీ గోదా రంగనాథ స్వాముల కళ్యాణము నందు పాల్గొనువారు ముందుగా తమ గోత్ర నామములను తెలియజేయాలని పూర్తి వివరాలకు పి.వి.కె సోమయాజులు 9390197132 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు కె. దర్మారావుగుప్త, కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## సినీ సంగీత విభావరి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మధుర గాయకుడు టి. శరత్ చంద్ర ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి త్యాగరాయ గానసభలో జరిగింది.ఘంటశాల 103వ జయంతి వేడుకలను నిర్వహించారు.గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

# కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్‌లో విద్యార్థుల ప్రతిభకు వేదికగా ఐడియా ఎక్స్‌పో



ఖైరతాబాద్ మేజర్ న్యూస్:లి కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్‌లో ఫ్రెష్‌మన్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన డిజైన్ థింకింగ్ అండ్ ఇన్నోవేషన్ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఐడియా ఎక్స్‌పో 2025 ఘనంగా నిర్వహించింది. ఈ ఎక్స్‌పో వై 25 బ్యాచ్‌కు చెందిన తొలి సంవత్సరం ఇంజినీరింగ్ విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలు, ఫంక్షనల్ ప్రోటోటైప్స్‌ను ప్రదర్శించేందుకు ఒక చురుకైన వేదికగా నిలిచింది. ఆవిష్కరణ ఆధారిత విద్య, సృజనాత్మకత, అనుభవాత్మక అభ్యాసంపై ఈ ఎక్స్‌పో ప్రధానంగా దృష్టి సారించింది ఐడియా ఎక్స్‌పో 2025లో వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, కృత్రిమ మేధ సమాచార సాంకేతికత, సామాజిక ఆవిష్కరణ వంటి విభిన్న రంగాలకు చెందిన విద్యార్థుల ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. ఈ ప్రదర్శనలు విభాగాల మధ్య సమన్వయం, సాంకేతిక నైపుణ్యం, ఆచరణలో ఉపయోగపడే సామర్థ్యాన్ని ప్రతిబింబించాయి. తరగతి గదిలో నేర్చుకున్న జ్ఞానాన్ని అర్థవంతమైన ఆవిష్కరణలుగా మార్చగల విద్యార్థుల సామర్థ్యాన్ని ఇవి స్పష్టంగా చూపించాయి.

ప్రముఖ అకాడమిషియన్లు మరియు పరిశ్రమ నిపుణులు ఈ ఎక్స్‌పోకు హాజరుకావడం ద్వారా కార్యక్రమానికి మరింత వైభవాన్ని జోడించారు. ఎకలవ్య ఫౌండేషన్ వైస్ చైర్మన్ శ్రీ మిహిర్ కుమార్ పరియాల్, సిఎస్ఐఆర్ మరియు ఐఐసిటి సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. పి. శ్రీనివాసులు, ఐఐటి హైదరాబాద్ ప్రొఫెసర్ డా. పి. సుధర్శనం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థుల ప్రాజెక్టులను అంతర్గత మరియు బాహ్య జ్యూరీ సభ్యులు సీనియర్ అధ్యాపకులు, రంగ నిపుణులు మూల్యాంకనం చేసి విలువైన సూచనలు, మార్గనిర్దేశనం అందించారు. విద్యార్థుల ఆలోచనల ఒరిజినాలిటీ, ఆవిష్కరణ లోతు, వాస్తవ ప్రపంచానికి అన్వయించుకునే సామర్థ్యాన్ని జ్యూరీ ప్రశంసించింది. కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఎర్. కోనేరు లక్ష్మణ్ హవీష్‌లి తన సందేశంలో, ఇంజినీరింగ్ విద్య తొలి సంవత్సరం నుంచే ఆవిష్కర్తలను తీర్చిదిద్దాలన్న సంస్థ దృష్టిని ప్రస్తావించారు. ఐడియా ఎక్స్‌పో వంటి వేదికలు విద్యార్థులను ఆత్మవిశ్వాసంతో సమస్యలను పరిష్కరించే వారిగా, సృజనకర్తలుగా, భవిష్యత్ ఔత్సాహిక పరిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఆలోచనలను ప్రోత్సహించి, మార్గనిర్దేశనం చేసి, ప్రపంచ స్థాయిలో ప్రభావం చూపే పరిష్కారాలుగా మార్చే అనుకూల వాతావరణాన్ని అందించేందుకు కే ఎల్ హెచ్ కట్టుబడి ఉందని తెలిపారు. ఐడియా ఎక్స్‌పో 2025 విజయవంతంగా నిర్వహించబడేందుకు మేనేజ్‌మెంట్, ప్రిన్సిపాల్ డా. ఏ. రామకృష్ణ, ఆర్%డ%డి విభాగం, ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థి వాలంటీర్ల సమిష్టి సహకారం అందింది. ఈ కార్యక్రమం క్యాంపస్‌లో ఉత్సాహభరితమైన అకాడమిక్ మరియు ఆవిష్కరణ వాతావరణాన్ని సృష్టించి, యువ మేధలను ప్రోత్సహించింది. భవిష్యత్తుకు సిద్ధమైన ఇంజినీర్లు, ఆవిష్కరణ నాయకులను తయారు చేయడంలో కేఎల్‌హెచ్ యొక్క నిబద్ధతను మరోసారి స్పష్టం చేసింది.

# ఇన్నోవేషన్, సంస్కృతి సంగమంగా లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్ తొలి కంపెనీ డే

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్ (ఎల్టిసి) తన తొలి కంపెనీ డేను హైదరాబాద్‌లోని అన్వయ కన్వెన్షన్స్‌లో విజయవంతం గా నిర్వహించింది. టెక్నాలజీ ప్రదర్శనలు, నాయకత్వ ప్రసంగాలు, ఉద్యోగుల ప్రతిభకు గుర్తింపు, సాంస్కృతిక కార్యక్రమాలు కలిసిన ఒక సంపూర్ణ అనుభవంగా ఈ కార్యక్రమం నిలిచింది. మంగళవారం జరిగిన కార్యక్రమాల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది ప్రాజెక్ట్ షోకేస్. ఎల్ టి సిలో జరుగుతున్న అత్యాధునిక సాంకేతిక అభివృద్ధి, ఇన్నోవేటివ్ సొల్యూషన్స్‌ను ఇది స్పష్టంగా చూపించింది. ప్రతిభావంతమైన బృందాలు తమ అత్యంత ప్రభావవంతమైన ఆవిష్కరణలను మూడు నిమిషాల సంక్షిప్త ప్రజెంటేషన్ రూపంలో ప్రదర్శించగా, వీటిని ప్రతిష్ఠాత్మక అంతర్గత జ్యూరీ మూల్యాంకనం చేసింది. ఈ ప్రదర్శన ప్రపంచస్థాయి టెక్నాలజీ సామర్థ్యాలను నిర్మించాలన్న ఎల్ టి సి నిబద్ధతను చాటిచెప్పింది. ఉద్యోగులు ప్రదర్శించిన ఉత్సాహభరిత సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నృత్య ప్రదర్శనలు, అలాగేల్ టి సిలోనే ఉన్న బ్యాండ్ అందించిన ప్రత్యేక సంగీత ప్రదర్శనలతో కార్యక్రమం మరింత ఉత్సాహంగా మారింది. టెక్నాలజీ నైపుణ్యాలతో పాటు సామాజిక బాధ్యత, అభ్యాసం, ఉద్యోగుల సంక్షేమంపై ఎల్ టి సి చూపిస్తున్న నిబద్ధతను ఈ ప్రసంగాలు హైలైట్ చేశాయి.కార్యక్రమం చివర్లో నిర్వహించిన అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్ వేడుకలో ఏడాది పొడవునా అసాధారణ అంకితభావం, ఇన్నోవేషన్, సహకారాన్ని ప్రదర్శించిన వ్యక్తులు, బృందాలకు పురస్కారాలు



అందజేశారు. ఇవి ఎల్ టి సి విలువలు, సంస్కృతి, అలాగే ప్రేరణాత్మక పని వాతావరణాన్ని నిర్మించాలన్న లక్ష్యాన్ని మరింత బలపరిచాయి.. ఈ సందర్భంగా లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ శిరిషా వోరుగంటి మాట్లాడుతూ, మా తొలి కంపెనీ డే లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్‌ను నిర్వచించే ప్రతిభ, ఆత్మస్థైర్యానికి అద్దం పడుతుంది. ఇది మన సమిష్టి విజయాలను జరుపుకునే రోజు, అలాగే మా ఇన్నోవేషన్ ప్రయాణాన్ని ముందుకు నడిపిస్తున్న అసాధారణ వ్యక్తులు, బృందాలను గుర్తించే రోజు. ప్రాజెక్ట్ షోకేస్‌లో కనిపించిన సృజనాత్మకత, అన్ని కార్యక్రమాల్లో కనిపించిన సహకార భావన, మా సంస్కృతి మా గొప్ప బలమని నిరూపిస్తున్నాయి. మేము ప్రపంచస్థాయి టెక్నాలజీనే కాకుండా, ప్రతి వ్యక్తి విలువైనవాడిగా భావించే, భవిష్యత్తును మలిచే శక్తి ఉన్న సమగ్ర కార్యాలయ వాతావరణాన్ని కూడా నిర్మిస్తున్నాం” అని అన్నారు.

# పైసా ఖర్చు లేని యూనియన్లను ఆర్టీసీలో పునరుద్ధరించాలి

**-కాంగ్రెస్ పార్టీకి అనుబంధ సంస్థ అయిన సమస్యల పరిష్కారంలో విఫలం -కార్మికులకు సమాధానం చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన**

**-ప్రభుత్వ తీరు మారకపోతే నిరవధిక నిరాహార దీక్షలతో మరో ఉద్యమం తప్పదు : ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి**




కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థలో ఉండి ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలం కావడం చాలా బాధాకర విషయమని ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి అన్నారు.ఆర్టీసీ కార్మికుల సమస్యలు మన ప్రభుత్వంలో తమరు ఒక్కొక్కటి పరిష్కారం చేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. అప్రజాస్వామిక,నియంత, రాక్షస పాలనలో ఆర్టీసీలో యూనియన్లను అనుమతించ వద్దని గత ప్రభుత్వం మౌఖిక ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆర్టీసీలో యూనియన్లు పునరుద్ధరిస్తామని హామి ఇవ్వడం జరిగింని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం వచ్చి 2 సంవత్సరాలు పూర్తి అయింది. రెండు సంవత్సరాలు పూర్తైనప్పటికి ఒక్క రుపాయి ఖర్చు లేని యూనియన్లను ఇప్పటికి ఆర్టీసీలో పునరుద్ధరణ చేయలేదు. కార్మికుల సమస్యలను తమరి దృష్టికి తీసుకురావడం కొరకు వేం నరేందర్ రెడ్డి ని మరియు సీఎం ఓ ఆఫీస్ లో అజిత్ రెడ్డి ని స్వయంగా సచివాలయంలో కలిసి తమరిని కలువడానికి అపాయింట్మెంట్ ఇప్పించాలని అడగడం జరిగింది.అలాగే జైపాల్ రెడ్డి కి ఫోన్ చేసినప్పటికీ గత 18 మాసాలు నుండి ఎన్ని ప్రయత్నాలు చేసినా తమరి అపాయింట్మెంట్ దొరకడం లేదు. 38 సంవత్సరాలు కార్మికుల గురించి చిత్తశుద్ధితో పనిచేసిన నాలాంటి నాయకుడు మన కాంగ్రెసు ప్రభుత్వంలో కాంగ్రెసు అనుభంద సంఘం ఐఎన్టీయుసీ లో పనిచేస్తూ కార్మికులకు సమాధానం చెప్పుకోలేని పరిస్థితులలోకి నెట్టి వేయడం చాలా బాధాకరం 2006 సంవత్సరంలో నేను జోనల్ సెక్రటరీగా తమరు హైదరాబాద్ జోనల్ గౌరవాధ్యక్షులు గా పనిచేసాము. 16-12-2025 రోజున ఐఎన్టీయుసీ ఆఫీస్ లో ముఖ్యనాయకులతో జరిగిన సమావేశంలో చర్చించి కార్మికుల్లో ఉన్న అసంతృప్తిని తగ్గించాలన్నా మరియు యూనియన్ పైన నమ్మకం కల్గించాలన్న తప్పని సరి పరిస్థితుల్లో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వలనే ఈ క్రింది నిర్ణయం తీసుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 31-12-2025 లోపు ఆర్టీసీలో యూనియన్లను. పునరుద్ధరణ చేయాలని ఒక వేల పునరుద్ధరణ చేయనిచో నిరవధిక నిరహార దీక్ష చేయాలని నిర్ణయించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 31-12-2025లోపు ఆర్టీసీలో యూనియన్ల పునరుద్ధరణకు ఆదేశాలు ఇచ్చి మాకు చాలా ఇష్టమైన తమరి ప్రభుత్వంలో ఉద్యమం చేసే పరిస్థితులు కల్పించవద్దని కోరుకుంటున్నాను.

## తెలుగు రాష్ట్రాల్లో తొలిసారి స్కైవాకర్ ఆర్థోపెడిక్ రోబోటిక్ సిస్టమ్ ప్రారంభం



హైదరాబాద్,మేజర్ న్యూస్: అమెరికాకు చెందినమైక్రోపోర్ట్ ఆర్థోపెడిక్స్ ఇంక్ సహకారంతో హైదరాబాద్‌లోని అరెటే హాస్పిటల్స్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్స కోసం అత్యాధునిక స్కైవాకర్ ఆర్థోపెడిక్ రోబోటిక్ సిస్టమ్ ను ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ సాంకేతికతను ప్రవేశపెట్టిన తొలి వైద్య సంస్థగా అరెటే హాస్పిటల్స్ నిలిచింది. ఈ కార్యక్రమానికి సినీ నటుడు ‘కింగ్’ నాగార్జున అక్కినేని ముఖ్య అతిథిగా హాజరయ్యారు.స్కైవాకర్ రోబోటిక్ సిస్టమ్ %NitrX®%ఎవల్యూషన్ ఇంప్లాంట్ తో కలిసి పనిచేస్తూ మోకాలి జాయింట్ అలైన్‌మెంట్‌లో సబ్-మిల్లీమీటర్ స్థాయి ఖచ్చితత్వం, వేగవంతమైన రికవరీ మరియు మెరుగైన ఫంక్షనల్ ఫలితాలను అందిస్తుంది. ఈ ఆధునిక ఆవిష్కరణతో అరెటే హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ఆర్థోపెడిక్ కేర్‌ను తెలుగు రాష్ట్రాల రోగులకు అందిస్తోంది.

## లానెక్స్ వాళ్లతో కూడిన మార్కెట్ 2025 మూడవ త్రైమాసికం ప్రభావితం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: – కొనసాగుతున్న ఆర్థిక మందగమనం భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, 2025 మూడవ త్రైమాసికంలో ప్రత్యేక కెమికల్స్ కంపెనీ లానెక్స్ యొక్క ఆర్థిక పనితీరుపై గణనీయమైన ప్రభావాన్ని చూపాయి. ఈ కాలంలో కంపెనీ అమ్మకాలు ఆ1.338 బిలియన్లుగా నమోదయ్యాయి, ఇది గత సంవత్సరం ఇదే కాలంలో నమోదు చేసిన ఆ1.598 బిలియన్లతో పోలిస్తే 16.3 శాతం తగ్గుదల. మినహాయింపులకు ముందు ఆ125 మిలియన్లుగా ఉండగా, ఇది గత సంవత్సరం ఆ173 మిలియన్లతో పోలిస్తే 27.7 శాతం తగ్గింది.ఈ తగ్గుదలకు ప్రధాన కారణం మార్కెట్లో కొనసాగుతున్న బలహీన డిమాండ్, ఇది అమ్మకాల పరిమాణం తగ్గడానికి దారితీసింది. అదనంగా, 2025 ఏప్రిల్ 1న యూరేతేన్ సిస్టమ్స్ వ్యాపార విభాగం విక్రయం, దీని ఫలితాలు ఇకపై త్రైమాసిక గణాంకాలలో చేర్చబడలేదు, ప్రతికూల కరెన్సీ మార్పిడి ప్రభావాలు కూడా సంస్థ మొత్తం ఆదాయాలపై ప్రతికూల ప్రభావం చూపాయి.2025 మూడవ త్రైమాసికంలో మార్జిన్ ముందస్తు మినహాయింపులు 9.3 శాతంగా నమోదయ్యాయి, ఇది గత సంవత్సరం ఇదే కాలంలో 10.8 శాతంగా నమోదైంది.ఈ సందర్భంగా వ్యాఖ్యానిస్తూ, మిస్టర్. మాథియాస్ జాచెర్ట్, సిఇఒ, లానెక్స్ అన్నారు , “ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న బలహీనమైన డిమాండ్ మాతో సహా మొత్తం రసాయన పరిశ్రమపై ప్రభావం చూపుతోంది. నిర్మాణం, ఆటోమోటివ్, వ్యవసాయ రసాయనాలు వంటి మా ప్రధాన రంగాల్లో పరిస్థితి ప్రత్యేకంగా కఠినంగా ఉంది. ప్రస్తుతం సొరంగం చివరలో ఎటువంటి వెలుగు కనిపించడం లేదు,ఈ పరిస్థితి వచ్చే సంవత్సరంలో కూడా కొనసాగుతుందని అంచనా వేస్తున్నాము,” అని ఆయన తెలిపారు. ఇంకా మాట్లాడుతూ, “ఈ సవాళ్లను దృష్టిలో ఉంచుకుని, మేము ప్రభావం చూపగల అంశాలపై మన శక్తిని కేంద్రీకరిస్తున్నాము. ఖర్చు నియంత్రణ, ప్రక్రియలు నిర్మాణాల పునర్వ్యవస్థీకరణ, మా మార్కెట్ స్థానాన్ని మెరుగుపరచడం. అయినప్పటికీ, రసాయన పరిశ్రమ స్థిరత్వం కోసం రాజకీయ నాయకుల నుంచి మరింత బలమైన మద్దతు అవసరం. బెర్లిన్ బ్రస్సెల్స్ త్వరితంగా నిర్ణయాత్మకంగా చర్యలు తీసుకుని, యూరప్ రసాయన పరిశ్రమ పోటీతత్వాన్ని బలోపేతం చేయాలి. లేకపోతే, మొత్తం వ్యాల్యూ చెయిన్ గొలుసు ప్రమాదంలో పడే అవకాశం ఉంది,” అని జాచెర్ట్ స్పష్టం చేశారు.

## ఒక్కొకరిపై రూ.25వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్!-రుద్రశంకర్ భరోసా!

### యువత ఆత్మహత్యలకు పాల్పడవద్దు!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః స్థానిక సంస్థలో 42శాతం రిజర్వేషన్‌కోసం ఆత్మాహుతి చేసుకున్న సాయిశ్రీ ఈశ్వరాచారి కి ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారు(5-3-1 సంవ త్సరాలు). తెలంగాణ ఉద్యమకారుడు ,సామాజిక కార్యకర్త రుద్రశంకర్ ఒక్కొక్కరి పేరుమీద 25వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తానని భరోసా ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో ఇక ముందు ఏ పేద బిడ్డ కూడా నిరాశపడి ఆత్మహత్యలకు పాల్పడవద్దని రుద్రశంకర్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యయుతంగానే ప్రజల్లో చైతన్యాన్ని రగిలించి పోరాటాలు చేసి బీసీ రిజర్వేషన్లను సాధించుకోవాలని , అందరూ కలిసి ఐక్యపోరాటాలు చేయాలని ఉద్యమకారులకు , యువతకు రుద్రశంకర్ పిలుపునిచ్చారు.

# ‘కోదాటి। స్ఫూర్తి కొనసాగాలి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ జాతీయోద్యమంలో పాల్గొన్న నేత, గ్రంథాలయ ఉద్య మకా రుడు కోదాటి నారా యణరావు 112 వ జయంతి సందర్భంగా చిక్కడపల్లి ప్రాంగణంలోని కోదాటి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ముఠాజ యసింహ(బీఆర్ఎస్ యువనేత).కోదాటి స్ఫూర్తి కొనసాగాలని ఆకాంక్షించారు.బీఆర్ఎస్ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేష్, ,ఎర్రం శ్రీనివాస్‌గుప్త పాల్గొన్నారు..కామన్‌డయాస్ ఈ వేడుకను నిర్వహించింది.

# ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి నాయకత్వంలో సాహెబ్‌నగర్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

### బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు గౌరిశెట్టి మనోజ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃరోజు రోజుకు విస్తరిస్తున్న నగర శివారు ప్రాంతాలలో నూతనంగా ఏర్పాటయిన సాహెబ్‌నగర్ డివిజన్ ప్రథమ స్థానంలో ఉందని, ఒక వైపు విజయవాడ జాతీయ రహదారి, మరో వైపు సాగర్ హైవే ల మధ్యలో దాదా పుగా 45 కాలనీలతో నూతన డివిజన్‌గా రూపాంతరం చెందిన ఈ ప్రాంతంలో పలు సమస్యలు ఉన్నాయని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మనోజ్ గౌరిశెట్టి తెలిపారు. మౌలిక సదుపాయల కల్పన ఇక్కడ ప్రదానమైన సమస్య అని ముఖ్యంగా త్రాగునీరు, మురుగు వ్యవ స్థ, రోడ్లు, కమ్యూనిటీ భవనాలు, పార్కులు, పౌర బద్రత, ప్రధాన రహదారుల విస్తరణ, వీధి దీపాలు, నాణ్యమైన విద్యుత్‌కు ట్రాన్స్‌ఫార్మర్‌లు,, ఫేజ్ - 3 సరఫరా, రవాణా సదుపాయం తదితరల సమస్యలను పరిష్కరిం చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులుగా తామంతా సమస్యలను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్‌రెడ్డ దృష్టికి తీసుకువెళ్లి ఒక్కొక్కటిగా పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. వేగంగా విస్తరిస్తున్న డివిజన్ కి ఎక్కువ నిధులు కెటాయించి నివాసయోగ్యంగా చేయవలసిన అవసరం ఉందని ఈ సందర్బంగా మనోజ్ గౌరిశెట్టి పేర్కొన్నారు. ఈ లక్ష్యం నెరవేరడానికి అన్ని కాలనీల సంక్షేమ సంఘాలు, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు వెళ్ళాలని సంకల్పించుకున్నట్లు తెలిపారు. ఈ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని మనోజ్ ఆకాంక్షించారు.

# తన సేవా దృక్పథం ద్వారా అందరి మన్ననలు పొందిన కౌటికె విఠల్

### వాసవి కన్స్ట్రక్షన్స్ అధినేత ఎర్రం విజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా వెయ్యి మందికి అన్నదానం





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రఖ్యాత భారతీయ జీవిత బీమా ఏజెంటు, తన సేవా దృక్పథం ద్వారా అందరి మన్ననలు పొందిన కౌటికె విఠల్ తన పాలసీదారుల జన్మదినోత్సవాలను ప్రత్యేకంగా జరుపుకోవడం ద్వారా ఒక నూతన ఆదర్శానికి నాంది పలికారు. మంగళవారం వాసవి కన్స్ట్రక్షన్స్ అధినేత ఎర్రం విజయ్ కుమార్ 61వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, కౌటికె విఠల్ వెయ్యి మంది అన్నార్తులకు భోజన వసతులు కల్పించారు. ఈ సేవా కార్యక్రమానికి తెలంగాణ వైశ్య కార్పొరేషన్ చైర్మన్, కాల్వ సుజాత ముఖ్య అతిథులుగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌటికే విఠల్ మాట్లాడుతూ, "నా విలువైన పాలసీదారులు ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో 100 సంవత్సరాలు జీవించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. వారి ఆశీర్వాదాలు నాపై ఎల్లప్పుడూ ఉంటాయని నమ్మకం ఉంది" అని తెలిపారు. కలువ సుజాత మాట్లాడుతూ ,తన పాలసీదారులపట్ల కౌటికె విఠల్ చూపించే నిబద్ధత, సేవా తత్పరత ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలుస్తోందన్నారు . ప్రతి విలువైన పాలసీదారుడి జన్మదినానికి 1000 మందికి భోజనం అందించడం ఆయన దానగుణానికి నిదర్శనం" అని కొనియాడారు. ఎర్రం విజయ్ కుమార్ తన నిస్వార్థ సేవలతో సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. విఠల్ గారు ఈ సేవా కార్యక్రమాన్ని వారి జన్మదినం సందర్భం గా చేపట్టడం ఎంతో గొప్పదన్నారు.ఆకలితో ఉన్న వారికి భోజనం అందించడం మానవతా ధర్మానికి అద్భుత ఉదాహరణ" అని తెలిపారు. కౌటికే విఠల్ ఎర్రం విజయ్ కుమార్ కు "అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో మరిన్ని విజయాలను సాధించి సమాజానికి మరింత సేవ చేయాలని అభినందనలు తెలిపారు. కలువ సుజాత కుమారుడు, మనవడి జన్మదినం ఇదే రోజు కావడం వల్ల వారి కుటుంబ సభ్యులు అంతా కూడాను ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో కౌటికె విఠల్ కుటుంబ సభ్యులు ఎర్రం కిషోర్ గుప్తా, అడ్వకేట్ మడుపల్లి రవి గుప్త, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జాతీయ నాయకులు కర్నాటి వెంకటేశ్వర్లు,జీవిత బీమా ఏజెంట్ ఆనంద్ ,పూర్ణ చంద్ర రావు, కల్వ సుజాత కుమారులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి గుల్మొహర్ పార్క్ కాలనీలో ప్రీ-క్రిస్మస్ వేడుకలు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి గుల్మొహర్ పార్క్ రెసిడెంట్స్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రీ-క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. లోక రక్షకుడైన యేసుక్రీస్తు జననాన్ని గుర్తు చేస్తూ ఏర్పాటు చేసిన అలంకరణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో బైబిల్ వాక్యాల పఠనం చేశారు. రెవరెండ్ డి. శాంసన్ పాస్టర్ మాట్లాడుతూ యేసు క్రీస్తు బోధనలు మతాలకు అతీతమని, శాంతి, ప్రేమ, ఐక్యతతో జీవించాలన్న సందేశమే క్రిస్మస్ సారమని తెలిపారు. అనంతరం గుల్మొహర్ కాలనీ ప్రెసిడెంట్ షేక్ ఖాసీం మాట్లాడుతూ పొరుగువారిని ప్రేమించాలని క్రీస్తు బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. పండుగ అనేది కేవలం వేడుకలకే పరిమితం కాదని చాటి చెబుతూ కాలనీలో పనిచేస్తున్న సుమారు 80 మంది సిబ్బందికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లు, మా లీలు, వాటర్ వర్కర్లకు వస్త్రదానం చేసి మానవీయతను చాటుకున్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో సోదరభావం, ఐక్యత మరింత బలపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సెక్రటరీ ఆనంద్ కుమార్, ప్రభాకర్ చారి, కుమార్, రాజు, రవి బాబు, విక్టోరియా రాణి, షకీల్, గంగిశెట్టి రోసెలైన్‌తో పాటు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.


# పౌరాణిక పద్య నాటకాల ప్రదర్శన!!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సౌజన్యం తో ఎ ఎ టి ఎమ్, హైదరాబాద్ వార్షికోత్సవ సందర్భంగా పౌరాణిక పద్య నాటకములు భారత్ వికాస్ పరిషత్( ఎ సి )కూకట్పల్లి, హైదరాబాద్ నందు 16.12.2025, మంగళవారం ఘనంగా నిర్వహించారు. డా. ఉప్పాల అంజు బాబు, రావణ బ్రహ్మ ఏకపాత్ర,డా. జి. డి. నాయుడు గబ్బిలం, ఏకాంకములు, మరియు శ్రీ కృష్ణ రాయబారం శయన దృశ్యం కృష్ణ పాత్రలో కిషోర్ కుమార్, అర్జునుడు సోమర స్వామి చౌదరి, దుర్యోధనుడు నందనవనం సురేంద్రనాథ్ ప్రదర్శించారు. అనంతరం మన్నె సర్వేశ్వర రావు హరిశ్చంద్రుడుగా, సాయిలక్ష్మీ చాగంటి చంద్రమతి గా, పిన్నింటి వెంకట్రావు నక్షత్రకుడుగా, భీశెట్టి అప్పలరాజు కాలకౌశికునిగా, కోన అప్పారావు శిష్యునిగా, మాస్టర్ హృషికేష్ లోహితునిగా నటించారు. ఈ నాటకాలకు



ప్రెసిడెంట్, ఎ ఎ టి ఎమ్, డా నామా చంద్రబాబు నాయుడు సంగీతం సమకుర్చగా, తబల తో టి. వీరబ్రహ్మం సహకారం అందించారు. వైస్ ప్రెసిడెంట్, ఎ ఎ టి ఎమ్ శ్రీ ఇందుకూరి మనోహర రాజు కార్యక్రమం పర్యవేక్షించారు. రసవత్తరంగా సాగిన అన్ని ఘట్టాలు ఆహుతులను అల్లరింపజేసాయి

# అయ్యప్ప మహాపడి పూజలో బీజేపీ నాయకులు స్వరూప రవిప్రసాద్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ పార్క్ వద్ద రమేష్ గుప్తా గురు స్వామి ఆధ్వ ర్యంలో మధు గురుస్వామి నివాసంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిప్రసాద్ గౌడ్. బౌద్ధనగర్ మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు, అనాధలకు దుప్పట్లు పంపిణీ చేసిన కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులు



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః సమాజ హితం కోరుతు సామాజిక సేవా కార్యక్రమంలో నిర్వహిం చడంలో అగ్రస్థానంలో ఉన్న కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులు చలికాలాన్ని పురస్కరిం చుకొని అనాధలు, వృద్దులలకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేశారు. సోమవారం రాత్రి నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఫుట్ పాత్‌లు, పార్క్‌లు, బహిరంగ ప్రదేశాల్లో నివసించే సుమారు 105 మందికి దుప్పట్లు పంపిణీ చేసినట్లు కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షుడు కపిల్‌కుమార్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు నరోత్తమ్‌కుమార్ లు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్తా, ఈసి సభ్యులు సిద్దార్ద్ పాల్చం, ఆనంద్ చెక్కా, మనీష్ అగర్వాల్, కుశాల్‌గుప్తాలు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి బీజేపీ ముఖ్యనాయకుల సమావేశం...

### బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి : రవికుమార్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ సంస్థాగత బలోపేతం కోసం ప్రతి కార్యకర్త నిబద్ధతతో పని చేయాలని బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జ్ రవికుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం కొండాపూర్ మసీదు బండలోని బీజేపీ కార్యాలయంలో, జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త ఓటర్ల నమోదు, బోగస్ ఓట్ల తొలగింపు, బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ నెల 21వ తేదీ లోపు డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహించి బూత్ అధ్యక్షుల నియామకాలు పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు వారి సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని, నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనుల్లో జరిగిన నిర్లక్ష్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి నాయకులను బీజేపీలోకి ఆహ్వానిస్తూ చేరికలను ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ అధ్యక్షులు, వివిధ మోర్చా నాయకులు, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవల్లో అబిడ్స్ స్టేషన్‌కు అవార్డు ...



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ (ఐఎస్ఓ) కు చెందిన తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు అబిడ్స్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఇమాన్యువల్ కు ఐఎస్ఓ సర్టిఫికెట్ అందజేశారు. మంగళవారం స్టేషన్లో అందజేసిన అనంతరం సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. బెస్ట్ పరిశుభ్రత, విధి నిర్వహణలో నిబద్ధత, ప్రజా కంప్లైంట్ ల పట్ల బెస్ట్ రెస్పాన్సిలలో ఈ సర్టిఫికెట్ అందజేసినట్లు వారు పేర్కొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్స్‌లో 'న్యూరో స్టెంటింగ్'

## 69 ఏళ్ళ మహిళ కొత్త జీవితం, అత్యంత క్లిష్టమైన మెదడు రక్తనాళాల సమస్యను అధిగమించిన వైద్యులు




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: 69 ఏళ్ళ మహిళ తీవ్రమైన పక్షవాతంతో మెడికవర్ హాస్పిటల్స్ ఎమర్జెన్సీ విభాగానికి చేర్చారు. అత్యంత క్లిష్టమైన ఆధునికమైన 'న్యూరో స్టెంటింగ్' చికిత్సను విజయవంతంగా అందించడం ద్వారా ఆమెను శాశ్వత వైకల్యం నుంచి రక్షించబడింది. ఈమెకు వచ్చిన పక్షవాతం చాలా అరుదైనది ప్రమాదకరమైనది. మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే ముఖ్యమైన రక్తనాళం లో తీవ్రమైన అడ్డంకి ఏర్పడింది. దీనివల్ల మెదడులోని సున్నితమైన భాగాలకు రక్తప్రవాహం పూర్తిగా ఆగిపోయే ప్రమాదం ఏర్పడింది. దీనిని వైద్య పరిభాషలో 'వాటర్‌షెడ్ ఇన్ఫార్క్ట్' అంటారు. అధునాతన స్కానింగ్ ద్వారా సమస్యను వెంటనే గుర్తించడం జరిగింది. సమయానికి చికిత్స చేయకపోతే ఆమెకు శాశ్వతంగా వైకల్యం వచ్చే అవకాశం లేదా ప్రాణాపాయం ఉండేది. రోగి ప్రాణాన్ని రక్షించడానికి, పక్షవాతం పునరావృతం కాకుండా నివారించడానికి వెంటనే న్యూరో స్టెంటింగ్ చికిత్స చేయాలని నిర్ణయించడం జరిగింది. 2025 నవంబర్ 13న, అత్యంత ఖచ్చితత్వంతో కూడిన న్యూరో ప్లాన్ అట్లాస్, అనే అత్యాధునిక స్టెంట్‌ను ఉపయోగించి, అడ్డంకి ఏర్పడిన రక్తనాళాన్ని తెరిచి, మెదడుకు రక్తప్రవాహాన్ని పునరుద్ధరించారు. ఈ క్లిష్టమైన సురక్షితమైన ప్రక్రియను మెడికవర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీలోని కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ న్యూరాలజిస్ట్ డా. రంజిత్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

అనంతరం డా. రంజిత్ మాట్లాడుతూ, "వాటర్‌షెడ్ స్ట్రోక్స్ చాలా ప్రమాదకరమైనవి. మెదడులో కొన్ని ప్రాంతాలు చివరి రక్త సరఫరా"పై ఆధారపడి ఉంటాయి. రక్తపోటు అకస్మాత్తుగా తగ్గినప్పుడు లేదా ప్రధాన రక్తనాళంలో తీవ్రమైన అడ్డంకి ఏర్పడినప్పుడు, ఈ ప్రాంతాలకు రక్తం చేరక మెదడు కణాలు దెబ్బతింటాయి. దీనినే వాటర్‌షెడ్ స్ట్రోక్ అంటారు. ముఖ్యంగా వృద్ధులలో, సరైన సమయంలో చికిత్స అందకపోతే ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. ఆధునిక న్యూరో ఇంటర్వెన్షనల్ టెక్నాలజీల ద్వారా, ఇప్పుడు మేము ఇటువంటి క్లిష్టమైన రక్తనాళాల సమస్యలకు సురక్షితంగా చికిత్స అందించి, రోగులు త్వరగా కోలుకోవడానికి సహాయం చేయగలుగుతున్నాం. పక్షవాతం లక్షణాలను త్వరగా గుర్తించడం వెంటనే హాస్పిటల్ కి రావడం ద్వారా ప్రాణాలను కాపాడగలిగాం. అకస్మాత్తుగా ఒక చేయి లేదా కాలు బలహీనపడటం, మాట తడబడటం, చూపు మందగించడం, లేదా తీవ్రమైన తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా వెంటనే 'స్ట్రోక్ స్పెషలిస్ట్' ను సంప్రదించాని అన్నారు.

### అధిక జనాభా ప్రాతిపదికన మౌలాలి డివిజన్‌ను రెండుగా విడగొట్టాలి : బిజెపి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అధిక జనాభా ప్రాతిపదికన మౌలాలి డివిజన్ ను రెండుగా విడగొట్టాలని బిజెపి మౌలాలి డివిజన్ కమిటీ డిమాండ్ చేసింది. మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ ఆదేశాల మేరకు బీజేపీ సీనియర్ నాయకుడు పూలపల్లి భరత్ భూషణ్ యాద వ్, మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షుడు, సీని యర్ నేత అనిపెద్ది సాయిబాబు, ఇతర నాయకులతో కలిసి డీలిమిటేషన్ పై అభ్యం తరం వ్యక్తం చేస్తూ మల్కాజిగిరి మున్సిపల్ ఆఫీస్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంట ర్లలో అక్కడి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయ కులు మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 150 డివిజన్ల ను రాష్ట్ర ప్రభుత్వం 300 డివిజన్లుగా మార్చిందన్నారు. 25 వేల నుండి 30 వేల ఓటర్లు ప్రతిపాదికన ఒక డివిజన్ ను

ఏర్పాటు చేయగా, మౌలాలి డివిజన్ లో 56,000 పై చిలుకు ఓటర్లు ఉన్నారని తెలి పారు. మౌలాలి డివిజన్ అభివృద్ధి చెందాలం టే, జనాభా ప్రతిపాదికన గాని, లేదా ప్రాంత ప్రతిపాదికన గాని రెండుగా విడగొట్టి తగిన ఇక్కడి ప్రజలకు తగు న్యాయం చేయాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమం లో మౌలాలి డివిజన్ బీజేపీ నాయకులు రమేష్ గౌడ్, మేకల మోహన్ యాదవ్, గౌలీ కర్ ఆనంద్, ఫణిందర్ రావు, సహదేవ్, ప్రసా ద్ చౌదరి, శ్రీనివాస్ యాదవ్ , జై శ్రీరామ్ కిరణ్, వెంకటేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

### ధన్వంతరి బాధితులకు అండగా హైకోర్టు తీర్పు హర్షణీయం




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ధన్వంతరి ఫౌండేషన్, అనుబంధ సంస్థల పట్ల జ్యుడీషియల్ కమిటీ వేసి ఆస్తులు అమ్మి బాధితులకు న్యాయం చేయాలని మంగళవారం హైకోర్టు తీర్పునివ్వడం హర్షించదగ్గ విషయమని ధన్వంతరి అగ్రీవుడు ఇన్వెస్టర్స్ అసోసియేషన్(డి ఏ ఐ ఏ) నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్క్లబ్లో డి ఏ ఐ ఏ అధ్యక్షుడు అన్నమరాజు నాగరాజు నాగరాజు ఇతర సభ్యులతో కలిసి మీడియాతో మాట్లాడారు. బాధితుల డబ్బులను వడ్డీతో సహా ఇప్పించాలని కోరారు. హైకోర్టు నందు ప్రముఖ సీనియర్ న్యాయవాది, మాజీ అడ్వకేట్ జనరల్ పరంకుశం వేణుగోపాల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు ధన్వంతరి ఫౌండేషన్ అనుబంధ సంస్థల వాదనలు బలంగా తిప్పి కొట్టారని అన్నారు. ఫౌండేషన్ కింది కోర్టు తీర్పును కొట్టివేయాలని హైకోర్టుకు వెళ్లిన.. బాధితులకు అనుకూలంగా తీర్పు రావడం శుభపరిణామం అన్నారు. బాధితుల కోసం డిసిపి శ్వేత, ఏసిపి ఆదినారాయణ లు అందించిన సహకారంతో ఈ కేసు పురోగతి సాధించిందని తెలిపారు. వీలైనంత త్వరగా దాదాపు 2000 మంది బాధితుల కోసం హైకోర్టు తీర్పును తక్షణమే అమలు చేసి న్యాయం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డి ఏ ఐ ఏ కార్యదర్శి అవసరాల నరసింహారావు, ఉపాధ్యక్షుడు ప్రసాద్ రావు, ఉప కార్యదర్శి హనుమ ప్రసాద్, కోశాధికారి రామాచారి, చెన్నకేశవ రావు, ప్రధాన ఫిర్యాదుదారుడు సుసర్ల నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు

### మంచినీరు, డ్రైనేజీ పైప్ లైన్‌లు ఏర్పాటు చేయాలి : కార్పొరేటర్ సునీత రాముయాదవ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న మంచినీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక కార్పొరే టర్ మేకల సునీత రాముయాదవ్ కోరారు. మంగళవారం నగరం లోని జలమండలి ప్రధాన కార్యాల యంలో ఎండి అశోక్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పిం చారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ సొసైటీలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, ఈ సమస్య పరిష్కారానికి నూతనంగా 4 అడుగుల మంచినీటి పైప్ లు ఏర్పాటు చేయాలని, అలాగే సాయిపురి కాలనీలో డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.తన విన్నపానికి జలమం డలి ఎండి అశోక్ రెడ్డి సాను కూలంగా స్పందించారని తెలి పారు. నిధులు మంజూరు చేసి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని, త్వరలో ఈ పనులు ప్రారంభమవుతాయని కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ సంతోషం వ్యక్తం చేశారు.

### విజయ్ దివస్ చారిత్రాత్మక విజయం : డా. రవి శేఖర్ రెడ్డి




జయహో భరత్‌విజయ దివస్ చారిత్రాత్మక విజయం అని ఏఐసీసీ కో ఆర్డినేటర్ డాక్టర్ పి వి రవి శేఖర్ రెడ్డి అన్నారు.పాకిస్తాన్ ముష్కర సైన్యాన్ని తరిమికొట్టి దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన వీరజవాన్లను స్మరించుకుంటూ డాక్టర్ రవి శేఖర్ రెడ్డి పంజాగుట్ట లోని నిమ్స్ ఆసుపత్రి లో రక్త దానం చేశారు . ఈ సందర్భముగా విజయ్ దివస్ ను ప్రతి సంవత్సరం స్ఫూర్తి దాయకం గా జరుపుకుందామన్నారు.

### విశాఖ నుండి వచ్చిన బాలు అభిమానులు!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : విశాఖపట్నం దొండపర్తి ఎస్పీ బాలసుబ్రమణ్యం గారి అభిమాన సంఘం 1985 లో స్థాపించిన ఈ అసోసియేషన్ ఈరోజు హైదరాబాద్ కు వచ్చారు. బాలసుబ్రమణ్యం కాంస్య విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా విశాఖపట్నం నుంచి ఎస్పీ బాలసుబ్రమణ్యం అభిమాన సంఘ సభ్యులు అందరూ విచ్చేసి ఎంతో అభిమానంతో ఆయన విగ్రహా ఆవిష్కరణ చూసి అమితానందం పొందారు. ప్రెసిడెంట్ ఆఫ్ ఎస్పీబీ ఫ్యాన్స్ అసోసియేషన్ అద్దంకి శ్రీనివాస్ రావు శర్మ ఆప్టికల్స్ ప్రతి సంవత్సరం బాలు పుట్టిన రోజును సొంత ఖర్చుతో సహాయ కార్యక్రమాలు చేస్తున్నారు. సభ్యులు గణేష్ బాబు , వాసంశెట్టి మురళీకృష్ణ వెంకీ పా, సాయిరాం , సతీష్ బాలు జూనియర్, కామేష్ , సరిసా రమణబాబు, మహేష్, నర్సింగ్ విశాఖపట్నం నుండి వచ్చి తెలంగాణా ప్రభుత్వం చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమంను అభినందనలు తెలియజేస్తూ ఆనందం కలిగించిన్నందుకు ధన్యవాదములు తెలిపారు. ఈ మేరకుగణేష్ బాబు ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు.



పవిత్ర ధనుర్మాస ప్రారంభమును పురస్కరించుకొని మంగళవారం శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానమూలో వేంచేసి యున్న శ్రీ కోదండ రామాలయములో సా.5.30 ని.లకు ఆరాధన, అర్చన, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించడం జరిగినది. 14 బుధవారం నుండి ఉ.5.00 గం.లకు ఆరాధన, 5.30 ని.లకు తిరుప్పావై సేవా కాలము, అనంతరము అర్చనలు, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించబడును.ఆరాధనలో ఆలయ కార్యనిర్వహణాధికారి యన్. లావణ్య, భక్తులు పాల్గొన్నారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్.

### ఘనంగా కాసాని కృష్ణ ముదిరాజ్ వర్ధంతి వేడుకలు





నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజానాయకుడు కాసాని కృష్ణ ముదిరాజ్ వర్ధంతి వేడుకలు మంగళవారం వారి వారసులు కాసాని కృష్ణ ఫౌండేసన్ కాసాని వీరేష్, మజి కార్పొరేటర్ కాసాని సుధాకర్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. బాచుపల్లి నిజాంపేట్ ప్రగతి నగర్ మల్లంపేట్ మాజీ ఎంపీటీసీ ఉప్ప సర్పంచ్, మండల విద్య చైర్మన్ గా పని చేసి ప్రజలకు ఎనలేని సేవలు చేసారని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు ఆకాంక్షించారు. బాచుపల్లి డబల్ బెడ్ రూమ్ లో ఆ మహనీయులు చేసిన సేవలను గుర్తుచేసుకుంటు వర్ధంతి జరుపుకోవడం జరిగింది. ఈ సందర్బంగా కాసాని వీరేష్ మాట్లాడుతూ ప్రజల కోసం సేవ చేయడానికి మా నాన్న ఆశీస్సులు ఎప్పుడు మాకు ఉంటాయని, ప్రజలకు సేవ చేయడం మా లక్ష్యం అంటూ బాచుపల్లి డబల్ బెడ్ రూమ్ కు సంబందించిన మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కో అప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, మాజీ సర్పంచ్ ఆగం పందు, డబల్ బెడ్ రూమ్ ప్రెసిడెంట్ పర్వన సలీమ్, వైస్ ప్రెసిడెంట్ బిపిన్, సెక్రటరీ డా. కేజియా రాజు, ట్రెసరార్ షైక్ హైమద్ భాయ్, కాలనీ కమిటీ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నేడు జరిగే పోలింగ్ కు ఏర్పాటు పూర్తి. పదర ఎంపీఓ హనుమంత్ నాయక్.




**పదర. సూర్యన్యూస్:** నేడు బుధవారం నాడు జరిగే స్థానిక ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పదర ఎంపీ ఓ హనుమంత్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదర మండలంలో మొత్తం 10 గ్రామ పంచాయతీలు ఉండగా జ్యోతి నాయక్ తాండ. గానుగపెంట గ్రామపంచాయతీలు ఏకగ్రీవమైనట్లు ఆయన అన్నారు. ప్రస్తుతం 8 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ ఎన్నికల నిర్వహణకు 75 పోలింగ్ కేంద్రాలు 92 మంది పి ఓ లు. 150 మంది ఓపిఓలు. నలుగురు జోనల్ ఆఫీసర్‌లు నలుగురు రూటు ఆఫీసర్లు. ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఎన్నికల అధికారులు. సిబ్బంది తమ తమకు కేటాయించిన గ్రామపంచాయతీలకు ఎన్నికల మెటీరియల్ తో వాహనాలల్లో పంపించడం జరిగిందని ఎంపీ ఓ హనుమంతు నాయక్ తెలిపారు. ఈ ఎన్నికల్లో 7 వేల 9 వందల 42 మంది పురుషులు. 7 వేల 9 వందల మూడు మంది మహిళలు తమ తమ ఓటు హక్కును వినియోగించు కోను న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటయ్య. సూపరిండెంట్ జగదీశ్వర్. ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పాలెం డిగ్రీ కళాశాలలో ఘనంగా గణిత దినోత్సవ వారోత్సవాలు




**బిజినపల్లి సూర్య న్యూస్ :** మండలం పాలెం లోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాల లో గణితశాస్త్ర అధ్యాపకులు ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు ఆద్వర్యంలో గణితశాస్త్ర దినోత్సవం పురస్కరించుకొని గణిత శాస్త్ర దినోత్సవ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గణిత విభాగం ఆధ్వర్యంలో వివిధ రకాల వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నారు. అందులో భాగంగా మంగళవారం పోస్టర్ ప్రజెంటేషన్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12 మంది విద్యార్థులు విభిన్న భావాలతో కూడిన చిత్రాలను చిత్రీకరించి ప్రజెంటేషన్ ను చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు మాట్లాడుతూ దీని ద్వారా విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయవచ్చని అన్నారు. ఈ వారోత్సవాల్లో మెంటల్ ఎబిలిటీ టెస్ట్, పోస్టర్ ప్రజెంటేషన్, గణిత శాస్త్రం పై ఉపన్యాస పోటీలు, గణిత శాస్త్ర రంగోలి, గణిత శాస్త్ర స్కాలర్ షిప్ టెస్టు, గ్రూప్ డిస్కషన్, మ్యాథమెటిక్స్ సెలబ్రేషన్ కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఈ నెల 20 వరకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుష్మ, అధ్యాపకులు నాగరాజు, శివ, రాధ కుమారి, స్వప్న వెంకటేష్ పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఉప్పునుంతల మండలంలోని గ్రామాల్లో పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు. సమస్యాత్మకంగా గుర్తించిన గ్రామాల్లో టీజీఎస్పీ బెటాలియన్‌తో కలిసి పోలీస్ ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా మర్రిపల్లి గ్రామంలో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా జరగాలనే ఉద్దేశంతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసులు ప్రజలను కోరారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు, అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాసులు, సీఐ నాగరాజు, ఎస్సై వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# జిల్లాలో నిర్వహించనున్న చివరి దశ గ్రామ సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**







**అచ్చంపేట సూర్య న్యూస్ :** జిల్లాలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామని చివరి దశ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బాదావల సంతోష్ అన్నారు మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేటలో ఎన్నికల పంపిణీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. సామాగ్రి పంపిణీ, భద్రత ఏర్పాట్ల సమీక్ష, రవాణా మరియు మైక్రో అబ్జర్వర్లకు సూచనలు, జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్, మంగళవారం అచ్చంపేట మండల కేంద్రంలోని బర్కతుల్ల ఫంక్షన్ హాల్లో మూడోవ విడత ఎన్నికల సిబ్బందికి సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ఆయన పరిశీలించి, సామగ్రి పంపిణీ ప్రక్రియ సక్రమంగా సాగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని, ఎన్నికల సిబ్బంది లతో మాట్లాడి పలు సూచనలు చేశారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలి పారు. విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు, డిస్ట్రిబ్యూ షన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయే దారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పోలింగ్ సిబ్బంది అందరూ ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, విధులకు హాజరై ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేస్తేనే స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలు సాధ్యమవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.

# అనుమతులు లేకుండానే హరితహారం చెట్ల తొలగింపు

**- శ్రీశైలం-హైదరాబాద్ హైవేపై పెట్రోల్ బంక్ యజమాన్యం నిర్వాకం - పంచాయతీరాజ్ శాఖ నిశ్శబ్దం**



**ఉప్పునుంతల సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలం వెల్టూరు పరిధిలోని శ్రీశైలం%-%హైదరాబాద్ నేషనల్ హైవే పై నూతనంగా నిర్మాణంలో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద చెట్లను తొలగించే దుస్థితి నెలకొంది. గత సంవత్సరాల్లో హరితహారం కార్యక్రమంలో భాగంగా రోడ్డు వెంట నాటిన మొక్కలు పెద్దవిగా పెరిగిన నేపథ్యంలో, బంక్ యాజమాన్యం జెసిబి సహాయంతో మంగళవారం సుమారు 50 చెట్లను రోడ్డు పక్కల నుంచి తొలగించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానిక గ్రామపంచాయతీ లేదా మండల అధికారుల నుంచి ఎలాంటి ముందస్తు అనుమతులు తీసుకోకుండా చెట్లను తొలగించడం పర్యావరణానికి తీరని నష్టం కలిగిస్తోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనంతో నాటిన హరితహారం మొక్కలను నిర్మాణాల పేరుతో తొలగించడం ప్రజాధనానికి గండి కొట్టడమేనని విమర్శిస్తున్నారు. ఒక చెట్టు పెంచితే పర్యావరణం కాపాడబడుతుందనే అవగాహన ఉన్నప్పటికీ, వాటినే తొలగించడం ద్వారా ప్రకృతిపై నిర్లక్ష్య వైఖరి చూపుతున్నారని పలువురు మండిపడ్డారు. ఈ ఘటనపై గ్రామపంచాయతీ, మండల అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని, నేషనల్ హైవేపై ఇలాంటి చర్యలు బట్టబయలవుతున్నాయని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ అంశంపై స్పందించిన బంక్ నిర్వాహకులు నేషనల్ హైవే అధికారుల నుంచి చెట్లు తొలగించేందుకు అనుమతులు తీసుకున్నామని చెబుతున్నారు. అయితే, అనుమతి పత్రాలు చూపాలని కోరగా పర్మిషన్ పత్రాలు సమర్పించకపోవడంతో, అనుమతులు లేనట్టే ఈ చర్యలు చేపట్టినట్లు బట్టబయలవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత శాఖలు వెంటనే స్పందించి, చెట్ల తొలగింపుకు ఉన్న అనుమతులపై స్పష్టత ఇవ్వాలని, పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి.

**- ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.**

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 5 మండలాల( ఉట్కూరు, మక్తల్ ,మాగనూరు, కృష్ణా, నర్వ)పరిధిలో సర్పంచ్ స్థానాలకు, వార్డ్ మెంబర్ స్థానాలకు మండల వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలలో పిఓ, ఓపిఓ లతో ఎన్నికలను నిర్వహిస్తున్నామన్నారు భద్రత, మౌలిక సదుపాయాలు, శాంతియుత వాతావరణం కోసం అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల దృష్ట్యా 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని సూచించారు. పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటల నుండి. మధ్యాహ్నం 1గంట వరకే జరుగుతుందని కాబట్టి ఓటర్లు నిర్దేశించిన సమయంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ అనంతరం మధ్యాహ్నం సరిగ్గా 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అవుతుందని ఆమె తెలిపారు.

# మల్కాజిగిరిలో ఏ ప్రాతిపదికన డివిజన్‌లను విభజించారు...? : బీజేపీ

- అస్తవ్యస్తంగా డిలిమిటేషన్...ఇకనైనా సవరించాలి
- మౌలాలి, ఆనంద్ బాగ్ డివిజన్‌లు ఎందుకు విభజించ లేదు...?
- డివిజన్ ల విభజన , కొత్తవి ఏర్పాటు అధికార పార్టీకి తొత్తులుగా మారొద్దు
- మార్పులు చేయక పోతే ఆందోళనలు ఉధృతం
- మల్కాజిగిరి సర్కిల్ అధికారులకు బీజేపీ నేతల హెచ్చరిక






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరిలో డివిజన్ ల విభజన ఏ ప్రాతిపదికన చేశారో తెలియటం లేదని, జనాభా ప్రాతిపదికన విభజించారా..? తెలపాలని మల్కాజిగిరి బీజేపీ పార్టీ నాయకులు ప్రశ్నించారు.
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి పరిధి లోని డివిజన్ ల విభజనకు సంబంధించిన గెజిట్లను విడుదల చేసిన నేపథ్యంలో మల్కా జిగిరి నియోజక వర్గంలోని కొన్ని వార్డుల భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని డివిజన్ హద్దుల్లో తగిన మార్పులు, చేర్పులు చేయాలని మల్కాజిగిరి బీజేపీ పార్టీ డిమాం డ్ చేస్తుందన్నారు. ఈ మేరకు మంగళవారం బీజేపీ నాయకులు జిహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జకియా సుల్తానా ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ,
మల్కాజిగిరిలోని అఖిల పక్ష పార్టీలతో సమావేశం ఏర్పాటు చేయకుండా, ఎటువం టి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అధి కారులు డివిజన్ లను తమ ఇష్టం వచ్చిన ట్లుగా విభజించారని విమర్శించారు. ప్రజల అభిప్రాయాలను సేకరించకుండా ఏకపక్ష నిర్ణయంతో మల్కాజిగిరిలో డివిజన్ ల విభజన, మార్పులు, చేర్పులు చేశారని భారతీయ జనతా పార్టీ భావిస్తుందన్నారు. డివిజన్ సరిహద్దులు ఎక్కడి నుండి ఎక్కడి వరకు ఎండ్ అవుతుందో వివరించలేదన్నా రు. ఏ ప్రాతిపదికన డివిజన్ లు విభజించారో తెలియటం లేదన్నారు. జనాభా ప్రాతిపదికన విభజించారా ? రోడ్డు సరిహద్దులను చూసి విభజించారా ? రైల్వే ట్రాక్ ను అనుసరిం చారో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 55 వేల పై చిలుకు జనాభా ఉన్న మౌలాలి, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లను ఎందుకు విభజించ లేదని వారు ప్రశ్నించారు. మల్కాజిగిరి డివిజన్ లో కేవలం 40 వేల జనాభా మాత్రమే ఉంటే, ఈ డివిజన్ ను నాలుగు ముక్కలు చేసి, దీని లోని కాలనీలను ఇతర డివిజన్ లలో ఎందు కు కలిపారని బీజేపీ నాయకులు ప్రశ్నించా రు. అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల డివిజన్ లలో అభివృద్ధి కుంటు పడిపోయి అవకాశం ఉందని మల్కాజిగిరి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ మీ నిర్ణయాన్ని ఖండిస్తుందన్నారు. ఇకనైనా అధికారులు చేసిన తప్పులను సరిదిద్దుకుని, డివిజన్ లన్ని సమానంగా విభజన చేసి, కొత్త డివిజన్ ల ఏర్పాటు, పేర్ల నమోదుకు తగు చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు సూచించారు. లేని పక్షంలో బీజేపీ పార్టీ ఈ విషయంలో ఉద్యమిస్తుందని వారు హెచ్చ రించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీహెచ్ఎంసీ డిలిమిటేషన్ కో కన్వీనర్ భాను ప్రకాష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. శ్రీని వాస్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు ఆర్ కె శ్రీనివాస్, వాసంశెట్టి శ్రీనివాస్, జిల్లా సెక్రటరీ రమేష్ గౌడ్, కోశాధికారి జీడి. బాల చందర్ గౌడ్, సీనియర్ నాయకులు ప్రియతం రామ క్రిష్ణ, గౌలీకర్ ఆనంద్, నరహరి తేజ, అడ్వకేట్ ప్రసన్న కుమారి, గణ, ధనుంజయ, మేకల మోహన్ యాదవ్, బక్క నాగరాజు, రాందాసు ధనరాజ్, అంజలి, కిరణ్, లవ, సుదర్శిని, అనిల్ గుప్తా, భరత్ తదితరులు పాల్గొన్నారు



స్వర రంజని సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో సరిగమలు గలగలలు – సినీ సంగీత విభావరి త్యాగరాయ గానసభలో జరిగింది. ఏ. సౌమిత్రి ( వ్యవస్థాపక అధ్యక్షులు) ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. లక్ష్మీ శాంతి ఆర్. జ్యోతి శారద లీజీ రాణి మధుసూధన్ రావు శ్రీనివాసులు రవి మన్యు – పాటలు పాడారుసింగర్స్ ను సత్కరించారు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్




టీజీఎస్పీడీసీఎల్ అధికారులు బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా పాపిరెడ్డి నగర్ లోని పలు వీధులలో స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె కేబులింగ్ వంటి వాటిని పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కారం చేసేలా చర్యలు తీసుకుంటామని డిఈ జన ప్రియ, ఏఇ పీరు నాయక్ లు పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి తిరిగి తెలియజేశారు. కార్యక్రమంలో లైన్ మెన్ లు తులసీ రామ్, మణికంఠ లతో పాటు సీనియర్ నాయకులు వావిల్ల బుగ్గయ్య, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, శ్రీకాంత్, రాములు, సునీల్ ఇతరులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీలో ఎస్పీ బాలు విగ్రహానికి పాలాభిషేకం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : న్యూ ఢిల్లీ తెలంగాణ భవన్ లో గాయకుడు ఎస్ పి బాలు విగ్రహానికి సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్ చౌదరి ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ రవీంద్ర భారతిలో బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఆవిష్కరణ చేయడం తెలుగువారికి గర్వకారణంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ నేషనల్ ప్రెసిడెంట్ లాక వెంగారావు యాదవ్ , మత్త సురేష్ యాదవ్ , దుర్గ బాబు, పూర్ణచందర్ రావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా.. వెంకటేశ్వర కాలనీ ముఖ ద్వారం ప్రారంభోత్సవం




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ ముఖద్వారం ప్రారంభోత్సవం సోమవారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ముఖ్య అతిథిగా హజరై కాలనీ వాసులు, వెంకటేశ్వర స్వామి ఆలయ పూజారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ విరాళం అందజేశారు. వేదపండి తులు ఆశీర్వాదం నడుమ, కాలనీవాసులు కార్పొరేటర్ ను పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మానించారు. కాలనీ అభివృద్ధికి, ఆలయాల పురోభివృద్ధికి ఎల్లవేళలా తన వంతు సహయ సహకారం ఉంటుందని కార్పొరేటర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, మూర్తి, బాలాజీ, మౌలాలి ఆస్థాన అర్చకుడు నాగరాజు, స్వామి, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండకట్టాలి : నందికంటి శ్రీధర్, బీఆర్ఎస్ నేత



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కొత్త ఏడాది 2026లో ఎప్పుడైనా గ్రేటర్ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నం దునా, మీరంతా ఇప్పటి నుంచే ప్రజాక్షేత్రంలో ఉండి కాంగ్రెస్ ప్రభు త్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలని బీఆర్ఎస్ నేత, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్ సూచించారు. మల్కాజిగిరి నియో జకవర్గానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఆయన ను కలిశారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గంలో ఏర్పడిన కొత్త డివిజన్ లు, పాత డివిజన్ల విభజనపై చర్చిం చారు. వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే మీరంతా సిద్ధంగా ఉండాలని సూచించారు. 2026. కొత్త ఏడాది జరగ బోయే గ్రేటర్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే మల్కాజిగిరి నియోజకవర్గంలో విజయం సాధించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. మల్కాజిగిరిలోని అన్ని డివిజన్ లలో బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ సాధించేందుకు మీరు అన్ని విధాలుగా సన్నద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్, వాసగోని శ్రీనివాస్ గౌడ్, కేశెట్టి రాములు, అలీ, వంశీ ముదిరాజ్, గుత్తి చందూ, సిలుముల కిరణ్, మదన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు

## సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్ సి.వి. రామన్ అంతర్జాతీయ ఒలింపియాడ్ టాలెంట్ పరీక్ష



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్ సి.వి. రామన్ ఒలింపియాడ్ టాలెంట్ పరీక్ష ఈ ఏడాది కూడా విజయవంతంగా జరిగింది. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన ఈ పరీక్షకు దేశవ్యాప్తంగా విశేష స్పందన లభించింది. భారత్‌లోని సుమారు 730 పరీక్షా కేంద్రాల నుంచి దాదాపు 90 వేల మంది విద్యార్థులు ఈ ఒలింపియాడ్‌లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థుల్లోని మేధస్సు, సృజనాత్మకతను వెలికి తీసి, పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో సుచిరిండియా ఫౌండేషన్ గత 30 ఏళ్లుగా ప్రతి సంవత్సరం ఈ ఒలింపియాడ్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు లయన్ డాక్టర్ వై. కిరణ్ తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే ఆత్మవిశ్వాసాన్ని విద్యార్థుల్లో పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, మెమెంటోలు, నగదు పురస్కారాలు మరియు సర్టిఫికేట్లు అందజేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ముందు వరుసలో నిలిచిన విద్యార్థులకు 'యంగ్ జీనియస్' అవార్డులను ఫిబ్రవరి 3న హైదరాబాద్ నాంపల్లిలోని రవీంద్రభారతిలో ఘనంగా ప్రదానం చేయనున్నట్లు డాక్టర్ వై. కిరణ్ తెలిపారు. సర్ సి.వి. రామన్ ఒలింపియాడ్ పరీక్షకు హాజరైన విద్యార్థులందరికీ, అలాగే విద్యార్థులను పరీక్షకు ప్రోత్సహించిన విద్యా సంస్థలకు సుచిరిండియా ఫౌండేషన్ చైర్మన్ లయన్ డాక్టర్ వై. కిరణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## ఇగానెఫ్రోపతి ఇక శిక్ష కాదు యువతకు కొత్త ఆశలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఒకప్పుడు అనిశ్చితి, పరిమిత చికిత్సలతో కూడిన మూత్రపిండాల వ్యాధిగా భావించిన ఇగానెఫ్రోపతి ఇప్పుడు సమర్థవంతంగా నియంత్రించగలిగే స్థాయికి చేరిందని అపోలో హాస్పిటల్స్, జూబ్లీహిల్స్‌కు చెందిన కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డా. సీరపాణి గోపాలుని తెలిపారు. వైద్య పరిశోధనల్లో వచ్చిన కీలక పురోగతి, ఆధునిక చికిత్సల వల్ల ఈ వ్యాధితో బాధపడుతున్న యువతకు కొత్త ఆశలు కలుగుతున్నాయని అన్నారు. ఉత్పాదక వయసులో ఉన్న యువకులను ఎక్కువగా ప్రభావితం చేసే ఈ వ్యాధి, భారతదేశంలో కిడ్నీ బయాప్సీ చేయించుకునే యువతలో ప్రధాన కారణాల్లో ఒకటిగా గుర్తించబడుతోంది. ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు లేకపోవడం దీని ప్రధాన సవాల్. సాధారణ మూత్ర పరీక్షల్లో రక్తం లేదా ప్రోటీన్ కనిపించడమే తొలి సంకేతం .ఆలస్యంగా వైద్య పరీక్షలు చేయించుకుంటే అప్పటికే కిడ్నీలకు శాశ్వత నష్టం కలిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటీవలి పరిశోధనలు మూత్రంలో ప్రోటీన్ లీకేజీ (ప్రోటీన్యూరియా) కేవలం లక్షణం మాత్రమే కాకుండా కిడ్నీ నష్టాన్ని పెంచే ప్రధాన కారణమని వెల్లడించాయి. "ముందు రోజుల్లో రోజుకు ఒక గ్రాము లోపు ప్రోటీన్ ఉంటే సరిపోతుందని భావించేవాళ్లం. ఇప్పుడు 0.4 గ్రాములకంటే ఎక్కువ ఉన్నా వ్యాధి ముందుకు సాగుతుందని తెలుసుకున్నాం. ఈ స్థాయికి కంటే తక్కువగా ఉంచగలిగితే దశాబ్దాల పాటు కిడ్నీ పనితీరును కాపాడుకోవచ్చు" అని డా. గోపాలుని తెలిపారు. ఈ వ్యాధి చికిత్సలో రక్తపోటును కట్టడి చేయడం, ఉప్పు తగ్గించడం, జీవనశైలి మార్పులు వంటి మద్దతు చికిత్సలు కీలకంగా ఉన్నాయి. ఇవి తొందరగా అమల్లోకి వస్తే వ్యాధి పురోగతిని సుమారు 50 శాతం వరకు తగ్గించవచ్చని వైద్యులు చెబుతున్నారు. ఇటీవలి కాలంలో భారతదేశంలో విస్తృతంగా అందుబాటులోకి వచ్చిన ఎస్‌జీఎల్‌టీ%-%2 ఇన్హిబిటర్లు డయాబెటిస్ లేని రోగులకూ ప్రయోజనకరంగా ఉండి, కిడ్నీ వ్యాధి పురోగతిని దాదాపు 30 శాతం వరకు తగ్గిస్తున్నాయి. గుండె ఆరోగ్యానికీ ఇవి మేలు చేస్తాయని తెలిపారు. అధిక ప్రమాదంలో ఉన్న రోగులకు టార్గెటెడ్ రిలీస్ బుడెసోనైడ్ మరో ముఖ్యమైన పురోగతిగా నిలుస్తోంది. అసాధారణ ఐజీఏ ఉత్పత్తి జరిగే పేగు స్థాయిలో పనిచేసే ఈ ఔషధం, సంప్రదాయ స్టెరాయిడ్లతో పోలిస్తే తక్కువ దుష్ప్రభావాలతో ప్రోటీన్యూరియాను 30%-%40 శాతం వరకు తగ్గిస్తుందని చెప్పారు. భవిష్యత్తులో ఇప్టాకోపాన్, సైబెప్రెన్లిమాబ్ వంటి కొత్త ఔషధాలు అధునాతన క్లినికల్ పరీక్షల్లో ఉండగా, ఇవి వ్యాధి మూలకారణాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రోటీన్యూరియాను 40%-%50 శాతం వరకు తగ్గించే అవకాశం ఉందని వైద్య నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భారతదేశంలో ఇగానెఫ్రోపతి భవిష్యత్తు పూర్తిగా మారిపోయింది. తొందరగా గుర్తించడం, క్రమం తప్పకుండా మూత్ర పరీక్షలు చేయించుకోవడం, ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉండడం వల్ల ఇది ఇక నిరాశకరమైన వ్యాధి కాదు. చాలా మంది రోగులు పూర్తిస్థాయిలో సాధారణ జీవితం గడుపుతూ తమ కిడ్నీలను సంవత్సరాల పాటు రక్షించుకోవచ్చు" అని డా. సీరపాణి గోపాలుని తెలిపారు.

సూర్య
www.suryaa.com



# రెండు వేర్వేరు ఘటనలో జరిగిన చోరీకి పాల్పడిన నిందితులను అరెస్టు చేసిన కార్ఖానా-బొల్లారం పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: రెండు దొంగతనాల కేసుల్లో నిందితులను సకాలంలో అరెస్టుచేసి,వారివద్దనుంచి సుమారు 31లక్షల విలువైన బంగారు అభరణాలను చోరి చేసిన పని మనిషి, భార్యభర్తలను అరెస్టుచేసినట్లు,బొల్లారంలో61 తులాల బంగారు అభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నార్త్ జోన్ డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమల్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పూర్తి వివరాలను ఆమె వెల్లడించారు. కార్ఖానా పోలీస్ స్టేషన్ పరిధిలో బోయిన్‌పల్లి ప్రాంతానికి చెందిన జ్యెల్లరి వ్యాపారి గజవాడ శ్రీధర్ ఇంట్లో పనిమనుషులుగా చేరిన ఊనగడ్డ మాధవి(35),భర్త ఊరగడ్డ కృష్ణయ్య (40),దురాశతో ఇంటి యాజమానికి చెందిన 31లక్షల విలువైన బంగారు అభరణాలను తస్కరించి,వాటిని ఇతర ప్రాంతంలో అమ్మేందుకు ప్రయత్నించగా, ఇంటి యాజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు తమ పోలీసులు రంగంలోకి దిగి,పని మనుషుల కదలికలపై పూర్తి దృష్టిని కేంద్రీకరించి,విచారించిన,పోలీసు విచారణలో బంగారు అభరణాలను దొంగిలించినట్లు భార్య,భర్తలు ఒప్పుకోవడంతో,వారిద్దరివద్దనుంచి బంగారు అభరణాలను స్వాధీనం చేసుకుని,ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ కేసును కార్ఖానా ఇన్‌స్పెక్టర్ బి. అనురాధ ఆధ్వర్యంలో డి.ఎస్.ఐ. ఎన్. లఖన్ రాజ్,పి.సి. వి. హరిబాబు,పి. ప్రవీణ్‌కుమార్, పి. నవీన్‌కుమార్, జి. శ్రవన్‌కుమార్,స్వర్ణ,హోంగార్డ్ సంధ్యలు ఈ కేసును ఛేధించడంలో కీలకపాత్ర పోషించినట్లు డి.సి.పి. తెలిపారు. మరో కేసులో బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని దావ్‌టోన్ రోడ్ ప్రాంతానికి చెందిన యెల్లు సుజాత తన ఇంట్లోని అల్మారాలోఉన్న బంగారు అభరణాలు చోరికి గురిఅయినట్లు తమ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో, పోలీసులు రంగంలోకి దిగి ఇంట్లో పనిచేసే పని మనిషి జాజల సింధును విచారించగా, పోలీసు విచారణలో తానే చోరికి పాల్పడినట్లు ఒప్పుకోవడంతో, ఆమెను అరెస్టుచేసి,ఆమెవద్దనుంచి 61 తులాలను రికవరీ చేసి,రిమాండ్‌కు తరలించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ కేసును ఛేధించడంలో ఇన్‌స్పెక్టర్ కె. రవికుమార్, డి.ఐ. ఎం. ప్రభాకర్, ఎస్.ఐ. జె. నాగరాజ్,పి.సి.లు బి. ప్రవీణ్,ఎం. రాజేష్,పి. శ్రీకాంత్,కె.సోనీలు కీలకపాత్రను పోషించినట్లు డి.సి.పి. రాశ్మి పెరుమల్ తెలిపారు.

# అనుమతులు లేని నిర్మాణం.. నిర్మాణదారుడికి భయపడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్‌లో ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు వారాసి గూడలోని అమరావతి, మాణిక్య మొంటోసరి స్కూల్ ఎదురుగా పాత నిర్మాణంపై అనుమతులు లేని రెండు అంతస్తులు నిర్మిస్తున్నారని ఫిర్యాదులు వచ్చినా నిర్మాణదారుడికి భయపడి అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడలేదని స్థానికులు ఫిర్యాదు చేస్తే నిర్మాణదారుడు సికింద్రాబాద్ జీహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ ఆఫీస్‌కు వెళ్లి అధికారులను ఇష్టమొచ్చినట్లు దుర్భాషలాడాడు. అప్పటి నుండి ఆ నిర్మాణం వైపు కన్నెత్తి చూడడానికి భయపడుతున్నారని ఫిర్యాదుదారులు చెపుతున్నారు. దానికి తోడు టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా అదే చెప్పడం హాస్యాస్పదంగా ఉన్నది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు అనుమతులు లేని నిర్మాణంపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు కోరుతున్నారు. ఈ నిర్మాణము పై నిర్మాణదారునికి సలహా ఇచ్చిన అధికారులపై కమీషనర్‌కు ఫిర్యాదు చేస్తామని స్థానికులు తెలిపారు.

# మౌలాలి డివిజన్‌కు విభజన చట్టం వర్తించదా..? కార్పోరేటర్ సునీత శేఖర్ యాదవ్

## ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలకు లబ్ధి చేకూర్చే విధంగా డీలిమిటేషన్ : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి, ఆనంద్ బాగ్ డివిజన్ ల కు విభజన చట్టం వర్తించదా..? అని మౌలాలి డివిజన్ కార్పొ రేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ ప్రశ్నించారు. సోమవారం జరిగిన జిహెచ్ఎం సి 13వ జనరల్ బాడీ ప్రత్యేక సమావేశంల నూతనంగా చేపట్టిన వార్డ్ లిమిటేషన్స్ పైన ఆమె మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన విభజన చేశామంటున్న అధికారులు, మల్కాజిగిరిలో 40 వేల జనాభా ఉన్న డివిజన్ నను విభజించారని , అలాంటిది 58 వేల జనాభా ఉన్న మౌలాలి డివిజన్ ను ఎందుకు విభజించకుండా అలాగే ఉంచారని ఆమె ప్రశ్నించారు. ముస్లిం జనాభా అధికంగా ఉంది కాబట్టి మౌలాలి డివిజన్ ను విభజించ లేదా అని ప్రశ్నించారు. ఆనంద్ బాగ్ డివిజన్ ఒక్క కాలనీని కూడా కొత్తగా ఏర్పాటు చేసిన వేరే డివిజన్ లో ఎందుకు కలప లేదని ఆమె అడిగారు. ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలకు లబ్ధి చేకూరే విధంగా అధికారులు వ్యవహరించ డం తగదన్నారు. సంతోషిమా నగర్ నుంచి సాయినాథాపురం, ఓల్డ్ సఫిల్ గూడ పరిధిలోని కాలనీలన్ని ఒక డివిజన్ గా చేసి, మౌలాలి దర్గా చుట్టు పక్కన ఉన్న భరత్ నగర్ , ఓల్డ్ మౌలాలి, తదితర ఇతర కాల నీలన్ని కలిపి మరొక డివిజన్ గా చేసే అవ కాశం ఉన్నా ఎందుకు విభజించ లేదని ప్రశ్నించారు. మౌలాలి ప్రాంతం సమగ్రాభి వృద్ధి కోసం ఇకనైనా ఈ డివిజన్ ను 2 గావిడగొట్టాలని ఆమె కోరారు.



మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ...ఇప్పుడు చేపట్టిన డీలిమిటేషన్లో 300 వార్డులు ఏ ప్రాతిపదికన విభజించారు చెప్పాలని, దీనికి సంబంధిం చిన మ్యాప్స్ గాని వార్డువారి విస్తీర్ణం ఓటర్ల సంఖ్య జనాభా సంఖ్య తదితర అంశాలను సభ్యులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నగ ర సమగ్ర అభివృద్ధికి పౌర సేవలు మెరుగు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ పరిధిని విస్తరిస్తున్నట్టుగా చెబుతున్నారు. కానీ పౌర సేవలను మెరుగు పరిచేందుకు రాష్ట్ర ప్రభు త్వం దగ్గర ఉన్న ప్రణాళిక ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇది భవిష్యత్ తరాలకు సంబం ధించిన అంశమని ఎంతో జాగ్రత్తగా ఆలోచిం చి నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచిం చారు. నగర విస్తరణలో భాగంగా హెచ్ఎం డిఏ హైడ్రా వాటర్ వర్క్స్ జిల్లా కలెక్టరేట్ పరిధులను ఏ విధంగా అనుసంధానం చేసు కుంటారని ప్రశ్నించారు. డి విజన్ ల విభజన కొత్త డివిజన్ ల ఏర్పాటు అనేది ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలకు లబ్ధి చేకూరే విధంగా మాత్ర మే ఉందని విమర్శించారు. దీనిపై పూర్తి సమాచారాన్ని సభలో పెట్టి చర్చించాలని తదుపరి ప్రజాసంఘాల అభిప్రాయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లేఖకు స్పందించిన ప్రభుత్వం

## ఐడీపీఎల్ భూములపై విజిలెన్స్ విచారణ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఐడీపీఎల్ భూములపై సమగ్ర విచారణ జరిపించాలని అక్రమాలకు కబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసిన లేఖకు ప్రభుత్వం స్పందించింది. ఐడీపీఎల్ భూములపై విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించడాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్వాగతిం చారు.. విచారణ చేయాలని కోరడమే తన నిజాయితీకి నిదర్శనమన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో తనను రాజకీయంగా ఎదుర్కోలేక కబ్జాల పేరుతో ఆరోపణలు చేస్తున్న నాయకులు ఇప్పటికైనా వారి వద్ద ఆధారాలు ఉంటే ప్రభుత్వానికి ఇవ్వాలని కోరారు. మీడియా సంస్థలు కూడా ఆరోపణలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఆధారాలను చూడాలని కోరారు.. గతంలోనూ తాను సంబంధిత అధికారులకు, కలెక్టర్ కు కబ్జాలపై ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఐడీపీఎల్ భూములపై విచారణ జరపలేదని రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.

# హఫీజ్ పేట్ డివిజన్ సాయినగర్ అంగన్వాడీ కేంద్రానికి నూతన భవనం అవసరం : బీజేపీ నేతలు



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హఫీజ్ పేట్ డివిజన్‌లోని సాయినగర్ బస్తీ లోని అంగన్వాడీ కేంద్రాన్ని మంగళవారం హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కైతాపురం జితేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రం సమస్యలను సమీక్షించి, భవిష్యత్తులో అవసరమైన చర్యలను గుర్తించారు. ఈ సందర్భంగా కైతాపురం జితేందర్ మాట్లాడుతూ కేంద్రంలో కిర్బీ షీట్లతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రూమ్ ఉంది, కాగా విద్యుత్ సౌకర్యం లేకపోవడం, ఎండ వేడిలో చిన్నపిల్లల ఇబ్బంది, వాష్‌రూమ్ లేకపోవడం వంటి సమస్యలు ఉన్నాయి. కేంద్రం ముందు మస్కా కుంట చెరువు ఉండటం, ప్రహరీ గోడ లేకపోవడం ప్రమాదకరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. చెరువు దగ్గర పరిశుభ్రత లేకపోవడం, చెత్తతో నిండిపోవడం వలన ప్రాంతంలో దుర్వాసన ఏర్పడిన పరిస్థితులు ఉన్నాయని తెలిపారు.దీంతో ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ, నూతన భవనం నిర్మించి, స్థలాన్ని భవిష్యత్తులో అన్యాక్రాంతం కాకుండా చూడాలని కైతాపురం జితేందర్ కోరారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ మాజీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి, జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్, హఫీజ్ పేట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్, డివిజన్ కార్యదర్శి సుబ్బారావు, డివిజన్ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్, డివిజన్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బాలరాజు, బీజేపీ నాయకులు శ్రీకాంత్, కార్తీక్, లోకేష్, నిఖిల్, నాగరాజు స్థానిక బస్తీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072